Regd. No. 92

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

Estd. 1926

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	„	14-00
3 నెలలకు	„	7-00
విడిశాపీ	7	నయాపైసలు
ఆదివారం సంచిక	10	„

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు

సంపుటి 17 సంచిక 258 • హైదరాబాదు 11—8—1964 మంగళవారం 4 పేజీలు 7 పైసలు

100208

File Copy
Dept. of Information and Public Relations, Hyd. A.P.

పారిశ్రామికరంగంలో కొన్ని పథకాల తగ్గింపునకు ప్రధాని సూచన

మధ్యతరగతి ప్రజలతక్షణ అవసరాలను తీర్చే కార్యక్రమాలకే అత్యంత ప్రాధాన్యత

మంత్రివర్గ సహచరులకు, రాష్ట్ర ముఖ్యమంత్రులకు శ్రీ లాల్ బహదూర్ లేఖ

న్యూఢిల్లీ, ఆగస్టు 10

భారీ పరిశ్రమల విషయంలో ఈ సంవత్సరమూ, ముందూ డబ్బు కేటాయించవలసియున్న కొన్ని పథకాలను ప్రస్తుతానికి వాయిదా వేసి అంచనాలు పునఃరూపొందించాలని ప్రధానమంత్రి శ్రీలాల్ బహదూర్ శాస్త్రి సూచించారు.

ఈ అంచనాలు ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు అశోక్ మెహతా రూపొందిస్తారు.

ఆందోళనలు విజృంభించేటట్లు కనుపించే పరిస్థితిని ప్రస్తుతం దేశం యెదుర్కొంటున్నదని శ్రీశాస్త్రి గతవారం మంత్రివర్గ సహచరులకు వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

అందువలన పరిశుద్ధ వ్యయంలో తగినంత కోతను అమలు జరిపి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇచ్చే విషయంలో కఠినముగా కర్తవ్యదృష్టిని సాధించాలని శ్రీశాస్త్రి అన్నారు.

దీర్ఘకాలిక అభివృద్ధి పథకాల ధ్యేయాన్ని పరిత్యజించమని సూచించడం తమ ఉద్దేశ్యం కాదని కూడ శ్రీశాస్త్రి గతవారం వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

కేంద్ర మంత్రివర్గంలోని స్టేట్ మంత్రులకు కూడ పంపబడిన ఈ లేఖ ప్రతులు రాష్ట్ర మంత్రులకు కూడ పంపుతూ దాని లో ఉదాహరించిన క్రమంలో ఆయా పథకాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రధానమంత్రి కోరారు.

మధ్యతరగతి ప్రజలకు ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాలకు తక్షణము అధి ప్రాధాన్యం ఈయవలయునని కూడా శ్రీశాస్త్రి కోరారని చెప్పబడుతున్నది. అయితే మధ్యతరగతి ప్రజలకు కావలసినది తిండి, తలదాచుకునేనీడ వైద్యసౌకర్యాలు. అందువలన ప్రభుత్వము తక్షణమే అవలంబించనున్న విధానాలు అనుగుణముగా ఉండాలని కోరారు.

సామాజికాభివృద్ధిశాఖ వ్యవసాయోత్పత్తిని పెంచేదుకే యెక్కువ కృషి చేయాలని తాము ఈవరకే సూచించామనీ అయితే తృతీయప్రణాళికలో మనం సాధించినదది చతుర్థప్రణాళికకు పునాది కాగలదని ప్రధాని అభిప్రాయపడ్డారు.

ఈ ధ్యేయాన్ని సాధించడానికి ఇప్పుడు కావలసింది మరిన్ని పథకాలు దేబట్టటం కాదనీ, చేబట్టిన పథకాలు త్వరితగతిన పూర్తియై వాటివలన ప్రజలకు సత్వర ప్రయోజనం చేకూరాలని కూడా ప్రధాన మంత్రి తమ లేఖలో వక్కాణించారు.

ఇంత వరకు అధిక పన్నుల భారం ఎన్నో ప్రయాసలకు ఓర్చిన ప్రజలు తమ ప్రయోజనంచేకూరినదనిసంతృప్తి పడడం అవసరమనీ ఈవిషయమే తమను ఎంతగానో బాధిస్తున్నదనీ కూడా ప్రధాని తమ లేఖలో వ్రాసినట్లు చెప్పబడుతున్నది.

వంతెన కూలి నదిలో పడిన బస్సు

మృతుల సంఖ్య 7 కు పెరుగుదల

నాగపూర్, ఆగస్టు 10

ఈనెల 6 వ తేదీన ఇక్కడకు 15 మైళ్ళ దూరానగల అంపల్ అను ప్రదేశంవద్ద వంతెనకూలి ఒక ప్రయాణికుల బస్సు అంబూనదిలో పడిన దుస్సంఘటనలో మృతి చెందినవారి సంఖ్య 17 వరకు పెరిగినట్టు పోలీసు అధికారులు వెల్లడిచేశారు

తప్పిపోయినవారికొరకు అన్వేషణ ఇంకా కొనసాగుతూనే ఉన్నప్పటికీ ఆ ప్రాంతంలో ప్రచండమైన వర్షాలు కురుస్తూ ఉన్నందున అంబూనది పొంగి ప్రవహిస్తున్నందున పోలీసులు కొన్ని ప్రతిబంధకాలు ఎదుర్కొంటున్నారని అధికారులు తెలియజేశారు.

.....

ప్రత్యేక తపాలా బిళ్ళ

న్యూఢిల్లీ, ఆగస్టు 10

అరవిందుని గౌరవార్థం తంతి, తపాలాశాఖవారు ఆగస్టు 15వ ప్రత్యేక తపాలాబిళ్ల నొకదాన్ని జారీచేస్తున్నారు. ప్రఖ్యాతి గడించిన యోగి, వేదాంతి, శ్రీ అరవిందుల 92వ వర్ధంతి ఉత్సవం గూడా ఆగస్టు 15వ తేదీనే జరుగుతుంది.

యు.యస్. రాయబారికి గవర్నర్ విందు

హైదరాబాద్, ఆగస్టు 10

అమెరికా రాయబారి చెస్టర్ బోల్జు వేడిక్కడకు రాగానేసతీ సమేతముగా రాజభవన్‌కువెళ్ళి ఆ తర్వాత అక్కడ గవర్నర్‌కు అతిథిగా విందారగించారు ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ డి. యస్. రెడ్డి శ్రీ బోల్జును, లేక్ వ్యూగెస్టు అతిథి గృహములో సందర్శించారు.

శ్రీ బోల్జు ఈరోజు మధ్యాహ్నం నల్లగొండకు వెళ్ళి ఆర్థిక మంత్రి శ్రీ చెన్నారెడ్డిని కలుసుకున్నారు. రాజేంద్రనగర్‌లో గ్రామ సేవకుల శిక్షణ శిబిరాన్ని రాయబారి సందర్శించారు.

కాశ్మీర్‌లో అబ్దుల్లా పదవీచ్యుతి దినోత్సవం!

కేంద్ర ప్రభుత్వంపై మళ్ళీ దుమ్మెత్తిపోత

శ్రీనగరు, ఆగస్టు 10

1953 ఆగస్టు 9 ననే కాశ్మీరులో షేకబ్దుల్లా మంత్రివర్గం పతనమైంది. అందుకని నిన్న షేకబ్దుల్లా పిలుపునను సరించి శ్రీనగరులో కొందరు దీక్షా దినం పాటించారు. ఈ సంకల్పంగా కొన్నిచోట్ల నల్లజండాలు కూడా ఎగురవేయబడ్డాయి.

నిన్నసాయంత్రం ముజహిద్ మంజిల్ నుండి ఈద్‌గా వరకు మౌనముగా ఊరేగింపు సాగించినతర్వాత ఈద్‌గాలో షేకబ్దుల్లాఅనుయాయులు ప్రార్థనలు జరిపారు.

షేకబ్దుల్లా వర్గాన్ని వ్యతిరేకిస్తున్న మీర్వయిజ్ మౌల్వీఫరూఖ్ నాయకత్వానగల అవామీ చర్య సంఘం వారు ఎట్టి ప్రదర్శనలు ఊరేగింపులు జరుపలేదు.

ఈద్‌గా సమావేశంలో ప్రసంగిస్తూ షేకబ్దుల్లా కాశ్మీరు సమస్యను అపరిష్కృతంగా కొనసాగించడం ఇండియా పాకిస్తాన్ దేశాలు రెండికీనష్టమన్నారు భారతప్రభుత్వంలోని భిన్న నాయకులు భిన్న ప్రకటనలు చేస్తున్నారనీ ఇంతకూ ఇదమిత్థమైన కాశ్మీరువిధానమంటూ కేంద్రానికి లేదనీ షేకబ్దుల్లా అన్నాడు. కాశ్మీరు సమస్య పరిష్కారము కావాలన్న స్వర్గీయ నెహ్రూ తుది కోరికను ఈ నూతన ప్రభుత్వం తీర్చేదిలేనిదీ ఇంకా చూడవలసి ఉందన్నాడు; నెహ్రూ అకాలమృతివల్ల కాశ్మీరు సమస్యా పరిష్కారకృషి వెనుక బట్టిందంటూ అద్యతన భవిష్యత్తులోనే ఈసమస్య పరిష్కరింపబడుతుందన్న ఆశాభావాన్ని షేకబ్దుల్లా వెల్లడించాడు.

భారతదేశంలో కాశ్మీరు లీనీకరణ నిర్ణయానికి తిరుగులేదని కేంద్ర ప్రభుత్వము భావించేట్లయితే ఇక చర్చలు అనవసరం అని కూడా షేకబ్దుల్లా పేర్కొన్నాడు,

1953లో పదవినుండి తనను దిగ లాగడానికి జరిగిన కుట్రలో బక్షీ గులాం మహ్మద్‌కు ఎంతభాగముందో సాధికుకు కూడా అంత భాగమూ ఉందని ప్రజలు మరువరాదని షేకబ్దుల్లా తన ప్రసంగంలో ప్రస్తావించాడు.

భారతీయ పత్రికలు జనసంఘం వంటి పక్షాలు కాశ్మీరులో కలగుండు పరిస్థితిని సృష్టిస్తున్నాయనీ తిరిగి షేకబ్దుల్లా ఆరోపించాడు. ముస్లిములలో చీలికలు తేవడానికే అవామీ చర్య సంఘాన్ని స్థాపించినట్లు కూడా ఆతడు రోపించాడు.

నెహ్రూ స్మారక నిధి

గోలకొండ పత్రిక "నెహ్రూ స్మారక నిధి"కి విరాళాలను సేకరిస్తున్నది. ఈ నిధికి విరాళాలు ఒక రూపాయికి తక్కువ కాకుండాపంపాలి, మాపత్రికకు చేరిన విరాళాలు వారం వారం "కేంద్రనిధి"కి పంపబడుతాయి. విరాళాలు పంపిన వారిపేర్లు ప్రతి ఆదివారం "గోలకొండ పత్రిక"లో ప్రచురించబడుతవి.

—సంపాదకుడు

అవినీతి నిర్మూలనకు గట్టికృషి అవసరమని ఇందిరాగాంధి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 10

మన జాతీయజీవనపు అన్ని రంగాల నుండి అవినీతి నిర్మూలనకు కృషి చేయాలని ఉన్న సమస్యలను ఇంకా పెంచినచో హానికరమయిన పరిణామాలు సంభవించగలవని కేంద్ర సమాచార ప్రాడ్కాస్టింగ్ శాఖ మంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న సాయంత్రం అన్నారు.

"అవినీతి మన సమాజములో పాదుకొని పోయిఉన్నది. దీనిని తొలగించుటకు సమర్థంగాకృషిచేయాలి. ప్రజలు సహజముగా మంచివారు నీతి నియమాలు ఉత్తమనడవడి కలవారు, అందువల్ల అవినీతిని తొలగించడం ఏమంత కష్టసాధ్యంకాకపోవచ్చు" అని ఇందిరాగాంధి అభిప్రాయ పడినారు.

దేశీయులలో ధర్మ ప్రవర్తన నీతి నియమాలులేకుంటే దేశస్వాతంత్ర్యానికి పూర్వంగాని ఆ తర్వాతగాని నిర్వహించినట్టి మహత్తరమయిన పనులు చేయగలిగే వారంకాదు. ఒక బలీయమైన సామ్రాజ్యవాదపు పిడికిలి నుండి మనం బయటపడగలిగామంటే మనలో చిత్తశుద్ధి పట్టుదల కార్యదక్షత ఉన్నదన్నమాట. ఇప్పుడు మన ఆర్థికస్థితిని గట్టిపరచు కొనాలి- పారిశ్రామికాభివృద్ధిని సాధించుకోవాలి అని అన్నారు శ్రీమతి గాంధి.

అవినీతిని గూర్చి అతిగా చింతించడము గూడా నష్టకరమే. ఈ విధంగా చేయడమువల్ల ప్రజల నైతిక శక్తిని తగ్గించిన వారమవుతాము. ప్రపంచం దృష్టిలో చులకనయి పోతాము.

మధ్యతరగతి ప్రజలతక్షణ అవసరాలను తీర్చేకార్యక్రమాలకే అత్యంత ప్రాధాన్యత

భారత దేశంలో అమెరికా రాయబారి చెస్టర్ బోల్జు, వారి సతీమణి విశాఖపట్టణం నుండి నేటి ఉదయం ఇక్కడకు రాగానే బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి, ప్రభుత్వప్రధాన కార్యదర్శి శ్రీ అనంతరామన్ తదితరులు ఘనస్వాగతం తెలిపారు. ఆ తరువాత శ్రీ బోల్జు రాజభవన్‌కు వెళ్ళి రాష్ట్ర గవర్నర్ శ్రీ పట్టం తాను పిళ్ళితో ముచ్చటించారు.

అమెరికా నీగ్రోలు ఆదర్శంగా గొన్న గాంధీ సూత్రాలు

హైదరాబాదు, ఆగస్టు 10

భారతదేశంలో మహాత్మాగాంధీ నిర్వహించిన శాంతి సమరమే పౌరహక్కుల ఉద్యమాన్ని శాంతియుతముగా కొనసాగించాలన్న భావాన్ని అమెరికా నీగ్రోలలో పురిగొల్పినదని రాయబారి బోల్జునేడిక్కడ పేర్కొన్నారు. యు. ఎస్‌లో నీగ్రోల ఉద్యమాన్ని గురించి విలేఖరులగోష్ఠిలో వచ్చిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన ఈ విషయాన్ని తెలియజేస్తూ మౌలికంగా నీగ్రోల ఉద్యమం శాంతియుతమైనదని పేర్కొన్నారు.

సమితిలో కమ్యూనిస్టుచైనా సభ్యత్వము గురించి అడుగగా "చైనా వారు శాంతికాముకులు అయేవరకు మనం ఓపిక పడదాం" అని శ్రీబోల్జు అన్నారు.

వ్యవసాయం, విద్యాభివృద్ధి చేవగల నవ సమాజ నిర్మాణానికి మూలాధారం

—శ్రీచెస్టర్ బోల్జు

హైదరాబాదు, ఆగస్టు 10

విశ్వసనీయ పాత్రికేయుడికి పైన్ విద్య, సమర్థవంతమయిన వ్యవసాయం ఈ రెండే ఆధునిక సమాజ పటిష్ఠతకు మూలస్తంభాలని అమెరికా రాయబారి చెస్టర్ బోల్జు నేడిక్కడ విలేఖరులగోష్ఠిలో ఉద్ఘాటించారు. పరిశ్రమలు కూడ ముఖ్యమే అయినప్పటికీ విద్య, వ్యవసాయంమాత్రం సత్యజాతీయతకు పునాది రాళ్ళని ఆయన అభివర్ణించారు.

రాష్ట్రములో పాలు గురోజుల పర్యటనపై బయల్దేరిన శ్రీ బోల్జు నేడిక్కడ ప్రసంగిస్తూ 860 లక్షల టన్నులధాన్యం ఉత్పత్తిని సాధించగలిగినందుకు దక్షిణ భారతాన్ని అభినందించారు- అమెరికా గోధుమ వంటలో పాదాపు 15, 20 శాతముతో యిక్కడకు జరుగుతున్న రవాణా భారత దేశములో ఆహార సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనేందుకు అత్యవసరమయిన తాత్కాలిక చర్యమాత్రమే నంటూ ఆహారసమస్య పరిష్కారానికి వాస్తవసమాధానం ఆధునిక శాస్త్రీయ పద్ధతులు అవలంబించి వ్యవసాయోత్పత్తిని పెంచుకోవడమేనని శ్రీబోల్జు పేర్కొన్నారు.

టాంకీన్ ఆశాతం సంఘటనపై విలేఖరుల ప్రశ్నల వరంపరకు సమాధానమిస్తూ దురాక్రమణకు భయపడి పరుగెత్తి శాంతికొనసాగజాలదంటూ శత్రువును తిప్పికొడితేనే మనసంగతి ఏమిటో ఎరటివాడికి తెలుస్తుందని ఆయన వక్కాణించారు. [illegible] విలేఖరులు [illegible] దారుని సహించడము ఘోరమయిన తప్పిదమని అమెరికా రాయబారి అభిప్రాయపడ్డారు- క్యూబా, బెర్లిన్ సంఘటనలలో అమెరికా ఈ విషయాన్నే దృష్టి యందుంచుకొనినదంటూ 1962లో చైనా దురాక్రమణ జరిపినప్పుడు భారతదేశానికి కూడా ఇది అనుభవమయినదని శ్రీ బోల్జు తెలియజేశారు.

నీచప్రవృత్తిగల బాధ్యతారహిత పొగరుమోతులను క్షమించడం వల్ల మనం యుద్ధానికే సన్నిహితులమవగలం కాని శాంతిని పరిరక్షించజాలమని ఆయన విశదీకరించారు.

అమెరికా ఎన్నికలలో ఉత్తరభారతాన్ని సంఘటనలకు ఏమైన సంబంధము ఉన్నదా అన్నప్రశ్నకు సమాధానమిస్తూ అది అమెరికా రాజకీయ లక్షణం కాదనీ దీర్ఘకాలిక విధానమనీ ఆయన ఎత్తిచూపించారు "వత్తిడి యెక్కువ కాకముందే తిప్పికొడితే ఎదటివాడికి ఎక్కువ వత్తిడి తగులుతుందనే విషయం మేము నేర్చుకున్న సత్యం" అని ఆయన అన్నారు.

ఇక్కడి అమెరికా సాంస్కృతిక కేంద్రములోజరిగిన విలేఖరులగోష్ఠిలో మద్రాసులోని అమెరికా సమాచార శాఖ డైరెక్టరు శ్రీ అబ్రాహామ్ యమ్- సిర్కిన్ రాయబారి బోల్జును విలేఖరులకు పరిచయం చేశారు- శ్రీ బోల్జువెంట ఆయన సతీమణి కూడ వచ్చారు.

ఉదయం విశాఖ పట్టణం నుండి యిక్కడకు రాగానే బేగంపేట విమానాశ్రయములో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థికమంత్రి శ్రీ చెన్నారెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టరు శ్రీ పి. రత్నం మేయర్ శ్రీ యం- ఆర్- శ్యామ్‌రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యమ్. ఆర్-అనంతరామన్ అనేకమంది అధికార అనధికారులు శ్రీ బోల్జు దంపతులకు స్వాగతము తెప్పారు

—....

నిజామాబాదు పురపాలక సంఘంరద్దు

హైదరాబాద్, ఆగస్టు 10

నిజామాబాదు మున్సిపల్ కమిటీని రద్దు చేసినట్టు రాష్ట్ర ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది

ఎన్నికలు జరిగి తిరిగి నూతన కమిటీ ఏర్పడటానికి 5 ఆగస్టు 1966 ను ప్రభుత్వం చివరి తేదీగా నిర్ణయించింది. ఏ కారణంచేత ప్రభుత్వం ఈ చర్యకు తలపెట్టిందో వివరిస్తూ అలా ఎందుకు చేయకూడదో సంజాయిషీ చెప్పుకొనవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వం నిజామాబాద్ మున్సిపాలిటీకి ఏప్రిల్ 24వ తేదీన ఒక లేక వ్రాసింది.

[illegible] సమాధానము [illegible] లేదనీ, ప్రస్తుత కమిటీ చట్ట ప్రకారం తమకు దత్తంచేయబడిన బాధ్యతలను కొనసాగించ అర్హతనీ పేర్కొంటూ ప్రభుత్వం ఉత్తరులు జారీ చేసింది.

భారత రక్షణ ప్రణాళికకు అమెరికా సహాయం

రక్షణ మంత్రి చ్యవన్ అభిప్రాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 10

భారత పంచవత్సర రక్షణ ప్రణాళికకు యునైటెడ్ స్టేట్సు ఇస్తానన్న సహాయం పట్ల కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్ సంతృప్తిని వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ఎం. పి. ల సమావేశములో ప్రసంగిస్తూ మనకు చాలా అవసరమైన శీఘ్రగతిన పరియాణి చు జెట్ విమానాలను గాని లేక శీఘ్ర అవసరాలకై సబ్ మెరిన్‌లనుగాని ఇతవరకు మనం సమకూర్చుకోవ గలుగలేదని రక్షణ మంత్రి వెల్లడించారు నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం గంటసేపు జరిగింది దీనికి ఢిల్లీలోని 40 మంది ఎం. పి. లు హాజరయినారు. దేశ రక్షణకు సంబంధించిన వివిధాంశాలపై చ్యవన్ మాట్లాడారు యునైటెడ్ స్టేట్సు భారత దేశానికి సహాయపడాలని వాంఛిస్తున్నదని తాము గ్రహించామన్నారు వీరు మూడు శాతం వడ్డీపై పదిసంవత్సరాలలో తీర్చుకొనుటకు వీలుగా యునైటెడ్ స్టేట్సు మనకు ఋణాన్ని ఇవ్వగలదు. విమానాల గూర్చి భారత దేశ అభ్యర్థనకు యునైటెడ్ స్టేట్సు జాలా అవునని కాని లేక లేదని కాని సమాధానమివ్వలేదు అనివివరించారు చ్యవన్.

ఈనెలాఖరులో శ్రీ చ్యవన్ సోవియట్ యూనియన్ వెళ్ళనున్నారు.

మంచిర్యాల ఏ. సి. సి. కార్మికుల సమ్మె నిర్ణయం

ఆదిలాబాద్, ఆగస్టు 10

తమ కోరికలను యజమానులు అంగీకరించని పక్షంలో ఈ నెల 25వ తేదీ నుండి సమ్మెచేయాలని, ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అనుబంధ సంస్థయైన మంచిర్యాల ఏ.సి.సి. కార్మిక సంఘం నిర్ణయించినది.

మ్యూటీ, వైటీ పిట్టు ఎలవెన్సు, ఉత్పత్తిపై బోనసు కార్మికులు కోరుతున్నారు. సంఘ కార్యదర్శి శ్రీ రఘురాములు ఈ సందర్భంలో ఒక ప్రకటనచేస్తూ కార్మికుల కోర్కెలగురించి విశదీకరించారు.

.....

న్యూఢిల్లీ, ఆగస్టు 10

సెక్రటరీ జనరల్గా శ్రీ ఎ. కె. అయ్యంగార్ నేటి ఉదయము తమ 65వ వేట మరణించారు.

అఖిల రక్షపు ఒత్తిడిలో బాధపడుతున్న వీరు గత రాత్రి నర్సింగ్ హోంలో తేర్పబడినారు. శ్రీ అయ్యంగార్ ప్రెస్ ట్రస్టుఆఫ్ ఇండియాలోను ఆసోషియేటెడ్ ప్రెస్‌లోను చాలా సంవత్సరాలు పనిచేశారు.

నిజామాబాదులో చౌకధరల దుకాణాలు

నిజామాబాద్, ఆగస్టు 10

నిజామాబాదు పట్టణంలో త్వరలో 21 కొత్త ధరల దుకాణాలు ప్రారంభించాలని ఈనెల 8వ తేదీన ఆర్. డి. ఓ. శ్రీ బత్తీవాలా సమక్షాన జరిగిన సమావేశంలో నిర్ణయమైంది. పట్టణములో ప్రజల అవసరాలను సర్వే చేసి కూపన్స్ ఇచ్చేందుకుగాను 21 ఉప సంఘాలు ఏర్పాటు చేయటం జరిగింది. ఈ ఉప సంఘాలలో సానిక శాసన సభ్యులు, వ్యాయవాదులు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరప్రముఖులుఉన్నారు

(స్వ. వి.)

ఏ.సి.సి అధ్యక్షుడుగా శ్రీ తిమ్మారెడ్డి ఎన్నిక

హైదరాబాదు, ఆగస్టు 10

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా శ్రీ పెద్ది రెడ్డి తిమ్మారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయారు. పి. సి. సి. సీనియర్ ఉపాధ్యక్షులుగా ఉన్నవారు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్ష పదవికి రాజీనామా సమర్పించినప్పటినుండి వారిబాధ్యతలనుకూడ నిర్వహిస్తూ వచ్చారు.

రాజు తదితరులు శ్రీ తిమ్మారెడ్డి నిలబడి అభినందిస్తూ ప్రసంగించారు.

నేటి సాయంత్రం గాంధీభవన్ ప్రాంగణం హాలులో జరిగిన ప్రదేశ్ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశంలో శ్రీ తిమ్మారెడ్డి పేరును మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రతిపాదించగా మాజీ మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు బలపరిచారు. భారతరత్న జవహర్ లాల్ నెహ్రూ అస్తమయానికి సంతాపాన్ని ప్రకటిస్తూ అంతకు ముందే సమావేశం తీర్మానాన్ని ఆమోదించింది. కార్యక్రమానికి శ్రీ వి. వి. రాజు అధ్యక్షత వహించారు.

కేంద్రమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ పట్టాభి రామారావు, వి.వి. తదితరులు పాల్గొని ప్రసంగించారు.

జీవిత సంగ్రహం

చిత్తూరు జిల్లా వాయిల్పాడు తాలూకా పీనెపల్లి గ్రామములో ఒక మధ్యతరగతి రైతు కుటుంబంలో శ్రీ తిమ్మారెడ్డి నవంబర్ 24, 1914 న జన్మించారు. బాల్యం వ్యవసాయ క్షేత్రాలలో గడిపి 12వ ఏట విద్యాభ్యాసం ప్రారంభించారు. విద్యార్థి దశనుండియే రాజకీయాలపై శ్రీ రెడ్డికి ఆసక్తి ఉన్నప్పటికీ డిగ్రీ తీసుకొనడానికి ముందు శ్రీ యన్. జి. రంగా నిడుబ్రోలులో నిర్వహించిన వేసంగి రాజకీయ తరగతులలో చేరడముతో వీరి జీవనశైలిన రాజకీయజీవితంప్రారంభమైనది. 1936 - 37 రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ ఉపాధ్యక్షులుగాను ఆ మరుసటి సంవత్సరం ఆంధ్ర రాష్ట్ర రైతుసంఘ ఉపాధ్యక్షులుగాను ఎన్నికైనారు. 1940 - 41 లో ఈ సంఘ అధ్యక్ష పదవిని నిర్వహించారు.

1946 లో ఆచార్య రంగా ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికయినప్పుడు శ్రీ తిమ్మారెడ్డి ఉపాధ్యక్షులుగా ఎన్నికయారు. తెలుగు వారపత్రిక వాహిని, రైతుజనానికి సంపాదకులుగా వ్యవహరించారు

1942 లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని 25 మాసాలు జైలు శిక్ష అనుభవించారు. 1952 లో కృషికర్ లోక్ పార్టీ తరపున సుదరాసు శాసనసభకు ఎన్నికయినారు

(మిగతా చివరి పేజీలో)

అర్మూరు సమితి ఎన్నికలు

నిజామాబాద్, ఆగస్టు 10

నిజామాబాదు జిల్లా అర్మూరు పంచాయతీ సమితి ఎన్నికలు ఈనెల 20వ తేదీన జరుగనున్నవి. (స్వ. వి)

గొప్ప తగ్గింపు అమ్మకం
3-8-64 నుండి 31-8-64 వరకు
10 శాతం నుండి 20 శాతం వరకు తగ్గింపు
కంచి, బెంగుళూరు, బనారస్, ధర్మవరం పట్టు చీరెలు మరియు మద్రాసు, కోయంబత్తూరు, సేలం, చేనేత చీరెలపై తగ్గింపు ఇవ్వబడును
ఈ సదవకాశమును ఉపయోగించుకొనండి
బెజుగం వెంకయ్య (B. VENKIAH)
రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్. ఫోన్: 72848

నృత్య ప్రదర్శనం
శ్రీ మతి ఉషా రాణి
కూచిపూడి నృత్యము
1964 ఆగస్టు 15 సాయంత్రం 6-30 గంటలకు
ప్రవేశం: పత్రికలు చదివి, బహుమతి య. 5, 3, 2, 1

హెచ్చరిక

కిర్లోస్కర్ యింజన్లు ఎక్కువ ప్రజాదరణ పొందుటవలన గిరాకీ హెచ్చుగుచున్నది. రైతులు వారి సొంత కాళ్ళ మీద ముందుగా అర్థర్లు తీసుకోవలసినదిగా కోరుచున్నాము.

మోసపు బుద్ధిగల వర్తకులు నకలీ యింజన్లను కలిపి యింజన్లుగా చలామణి చేయుచున్నారు. అట్టి మోసముల పాలు గాకుండా యుండుటకు రైతులు కిర్లోస్కర్ యింజన్లను రిజిష్టర్డు డీలర్ల వద్దనే కొనవలసినదిగా హెచ్చరించుచున్నాము.

తెలంగాణాకు- సోల్ డిస్ట్రిబ్యూటర్లు

గుంటి అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
సికింద్రాబాదు.

సంయుక్త సోషలిస్టు పార్టీ విధానాలు

డా॥ లోహియా అభిప్రాయాలతో అనంగీకార వైఖరికూడా

న్యూఢిల్లీ, ఆగస్టు 10

సంయుక్త సోషలిస్టు పార్టీ తన లోహియాకుగల [illegible] విచిత్రమైనదిగా భావించబడుతున్నది. ఈ సంబంధాన్ని గురించి కూడా అభిప్రాయ భేదాలున్నట్లు తెలియవస్తున్నది. మాజీ ప్రజాసోషలిస్టులంతా కమ్యూనిస్టులు, మతపక్ష వాదులు, అభివృద్ధి నిరోధకులు మినహా మిగిలిన ప్రతిపక్షాల వారితో చేతులు కలుపవచ్చునన్న అభిప్రాయంతో ఉంటున్నారు. డా॥ లోహియా మాత్రం ఆహార సమస్య ధరలసమస్య మున్నగు ప్రజా జీవిత సమస్యల విషయంలో ప్రతిపక్షాల వారందరితో కలిసి పని చేయాలని బోధిస్తున్నారు.

.....

నాగరాష్ట్ర శాసనసభ

నెహ్రూ మృతిపట్ల సంతాపం వెల్లడిస్తూ వాయిదా

కోహిమా, ఆగస్టు 10

40 గురు సభ్యులుగల నాగరాష్ట్ర శాసనసభ వర్షాకాల సమావేశం ఈ ఉదయం ప్రారంభమై స్వర్గీయ నెహ్రూ మృతిపట్ల సంతాపం వెల్లడిస్తూ తీర్మానం చేసిన అనంతరం ఎట్టి కార్యక్రమమూ జరుపకుండానే వాయిదా వేయబడింది. సంతాప సూచకంగా సభ్యులు రెండు నిమిషాలు నిలువబడి మౌనాంజలి ఘటించారు.

సభవారి సంతాపాన్ని శ్రీమతి ఇందిరాగాంధికి అందజేయవల్సిందిగా ప్రభావతిని కోరారు.

.....

దక్షిణవీట్నాం సరిహద్దుల్లో సైనిక కేంద్రీకరణ

ఉత్తరవీట్నాంకు చైనా జెట్ విమానాల తరలింపు కూడా

సైగాన్, ఆగస్టు 10

గతశుక్రవారంనాడు చైనా ప్రభుత్వము జెట్ విమానాలను ఉత్తర వీట్నాంకు తరలించినట్లు దక్షిణ వీట్నాం ప్రధాని మేజర్ జనరల్ నూయెన్ ఖాన్ నిన్న వెల్లడించాడు. ఉత్తర దక్షిణ వీట్నాంలను విడదీసే సరిహద్దు అగు 17వ అక్షాంశంవద్ద ఉత్తర వీట్నాం సైనిక దళాన్ని కేంద్రీకరిస్తున్నట్లుకూడా అతను చెప్పాడు. దక్షిణ వీట్నాములోకి ప్రవేశించకమునుపే ఉత్తరవీట్నాం విమానాలు 90 శాతంలు నిరోధించబడగలవని అమెరికా అధికారులు హామీ ఇస్తున్నట్లుకూడా జనరల్ ఖాన్ అన్నాడు. జనరల్ ఖాన్ దక్షిణవీట్నాం సైనిక కేంద్రాలను తనిఖీ చేస్తూ పర్యటిస్తున్నాడు.

దాం॥ద్రబోధిసం॥ శ్రావణ శు॥ చవితి
పా 5-42 ఉ ఫ ఉ 11-24
రాత్ర 7-57 మొ: 9-35 వరకు
(శకవాహన శకము: 20-5-1886)
11-8-1964 మంగళ వారము

గోలకొండపత్రిక
ఫోన్ నెం. 35280
11 ఆగస్టు 1964
మంగళ వారము

ప్రధాన మంత్రి హెచ్చరిక

—×—

వివిధ రాష్ట్రాల ముఖ్య మంత్రులకు తాము వ్రాసిన లేఖపత్రిని ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి

రెండు మూడు రోజుల క్రిందట పత్రికల వారికి విడుదల చేసినారు. ప్రధానమంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు వ్రాసిన ఈ లేఖలోని అంశాలు పత్రికలలో ప్రకటితమైనవి. స్వర్గీయ శ్రీ జవహర్ లాల్ నెహ్రూ అప్పుడప్పుడు దేశము యెదుర్కొంటున్న సమస్యలను గూర్చి తమ అభిప్రాయాలను స్పష్టపరచుచు ముఖ్య మంత్రులకు లేఖలు వ్రాసెడివారు. జవహర్ లాల్ ప్రారంభించిన యీ సాంప్రదాయాన్ని శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి అనుసరించగలరని యీ లేఖ వలన తెలియుచున్నది. వివిధ రాష్ట్రాల ముఖ్య మంత్రులకు వ్రాసిన లేఖలో ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి నేడు దేశము ఎదుర్కొంటున్న ఆహార సమస్యను విపులముగా ప్రస్తావించినారు. దేశములో యీరోజు ఆహారసమస్య చాల క్లిష్టముగాతయారయినది. నిత్య జీవితావసర వస్తువులు, ఆహారధాన్యాలు దొరుకక సామాన్య ప్రజలు అలమటించిపోవుచున్నారు. ఆహార ధాన్యములు దొరికినా వాటి ధరలు సామాన్యునికి యెంతమాత్రము అందుబాటులో లేవు; ఆహార ధాన్యాలు తదితర నిత్య జీవితావసర వస్తువుల ధరలు నిజముగానే ఆకాశాన్ని అంటుతున్నవి.

మొత్తముమీద ఆహారపరిస్థితి చాలా తీవ్రముగా కనుపించుచున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పదిరోజుల కొకమారు మార్చుతున్న ఆహార విధానము వలన, బలహీనమైన చర్యలవలన ఆహార పరిస్థితి మరింత గందరగోళముగా తయారగుచున్నదని సర్వత్రా భావించబడుచున్నది. వర్తకులు ఆహార ధాన్యాలను దాచివేసినారని, కావాలని కృత్రిమమైన కరువును సృష్టించినారని అందరికిని తెలిసిన విషయమే. ఇప్పటివరకు ప్రభుత్వము వర్తకుల దొంగ నిలువలను బయటికి తీసి, ఆహార ధాన్యాల ధరలను స్థిరీకరించలేక పోయినందువలన ప్రజలలో అసంతృప్తి ఛాయలు కనుపించుచున్నవని చెప్పవచ్చును. ఈ అసంతృప్తిని ఆధారముగా చేసుకొని ప్రజలను ఉద్రిక్త పరచడానికి ప్రతిపక్షాలు ప్రయత్నించుచున్నవి. ఇటీవల అహమ్మదాబాద్ లో ప్రతిపక్షాలు యేర్పాటుచేసిన ఆందోళన సంతాపకరముగా పరిణమించినది; ఇదే పద్ధతిలో ఆందోళనలను, అలజడులను ఏర్పాటు చేయడానికి బొంబాయి తదితర ప్రాంతాలలో ప్రతిపక్షాలు సన్నాహాలు జరుపుచున్నవి. ఇటువంటి ఆందోళనకర చర్యల వలన ఆహార సమస్య పరిష్కారము కాజాలదని ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి ప్రతిపక్ష నాయకులతో జరిపిన సమావేశములో స్పష్టము చేసినారు.

ముఖ్య మంత్రులకు వ్రాసిన లేఖలో శ్రీ శాస్త్రి సకాలమున వర్తకులను హెచ్చరించినారు. రెండు వారాల వ్యవధిలో మొత్తము దొంగ నిలువలను బయటికితీయకపోయినచో ప్రభుత్వము వర్తకులకువ్యతిరేకముగా కఠినమయిన చర్యలను అమలు జరుపగలదని ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి హెచ్చరించినారు. ప్రభుత్వము గట్టి చర్యలను తీసుకొనలేదని కొందరు భావించుచున్నారని కాని యీ అభిప్రాయము సరియైనది కాదని శ్రీ లాల్ బహద్దురు శాస్త్రి తమ లేఖలో స్పష్టీకరించినారు. తాత్కాలికముగా, శాశ్వతముగా ఆహార సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వము తీసుకొనదలచిన వివిధ చర్యలను శ్రీ శాస్త్రి ముఖ్య మంత్రులకు వ్రాసిన లేఖలో వివరించినారు. ప్రస్తుతము ఆహార సమస్యను యెదుర్కొనడానికి అమెరికా, పాకిస్తాన్, కాయిలాండ్, కాంబోడియాల నుండి బియ్యం దిగుమతి చేయబడుచున్నదని, అవసరమైనచో ప్రభుత్వము రేషనింగును ప్రవేశపెట్టగలదని శ్రీ శాస్త్రి తెలిపినారు. శాశ్వతముగా ఆహారసమస్యను పరిష్కరించడానికి వ్యావసాయిక ఉత్పత్తుల ధరల కమిషన్‌ను, ఆహార ధాన్యాల వ్యాపార కార్పొరేషన్‌ను నియమించవలెనని ప్రభుత్వము ఉద్దేశించుచున్నదని శ్రీ శాస్త్రి వెల్లడిచేసినారు. శ్రీ శాస్త్రి ఉద్దేశించిన చర్యలు బహుళ ఆహారసమస్య పరిష్కారానికి తోడ్పడవచ్చును. అందువలన ప్రతిపక్షాలు తొందరపాటుతో పరిస్థితిని మరింత ఉద్రిక్తము చేయబోవని ఆశించుచున్నాము.

దేశానికి ఆంధ్ర ప్రదేశ్ మార్గదర్శకం కావాలి

నెహ్రూ చిత్ర పటాన్ని ఆవిష్కరిస్తూ కేంద్ర మంత్రి శ్రీ సంజీవరెడ్డి ఉద్ఘాటన

హైదరాబాదు, ఆగస్టు 10

దేశం ముందున్న మహోన్నత లక్ష్యాలను సాధించడానికై ప్రజలెల్లరూ క్రమశిక్షణాత్మకంగా కృషి చేయాలని కేంద్ర ఉక్కుగనులశాఖ మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న సాయంత్రం హైదరాబాదు కేంద్ర సహకార సంఘం భవనంలో స్వర్గీయ నెహ్రూ చిత్ర పటాన్ని ఆవిష్కరిస్తూ ఉద్బోధించారు.

స్వర్గీయ నెహ్రూ చిత్రపటులేని గృహం ఉండబోదని ఆయన ప్రస్తావించారు. ఈనాడు నెహ్రూజీ మన మధ్యలేరు. ఆయన చేపట్టిన కార్యక్రమాలను పూర్తి చేయడానికి మనం కంకణం కట్టుకోవాలని ఆయన లక్ష్యముగా ఉంచిన ప్రజాస్వామ్య సోషలిజాన్ని సాధించాలని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. నెహ్రూ ఉన్నప్పుడు భారమంతా ఆయనపైనే ఉంచాము. ఆయన నిర్ణయాలను ఆదేశాలను అమలుపరిచే పైనికులవలె వ్యవహరించాము. ఆయన పోగానే ఏదో చిమ్మచీకటి మనల్ని ఆవరించినట్లు నాయకుడులేని అనుచరులమైనట్లు ఒక భావములో పడుతున్నాం కాని ఆత్మస్థైర్యాత్తు ఈ చిమ్మచీకట్లు విరిశాయి. ప్రధానిగా శ్రీ లాల్ బహద్దురుశాస్త్రి నేడు దేశాన్ని నడిపిస్తున్నారు. అందువల్ల మనలక్ష్యాన్ని మనం సుశాశ్వత స్థాయిలో సాధించాలిఅని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

దేశం ముందు అనేక సమస్యలున్నాయి. వాటిని పరిష్కరించాలంటే ఆందోళనలవల్ల ఫలితం ఉండదు. ఆయా సమస్యల పరిష్కారానికి అనువైన స్థోమతను ప్రభుత్వానికి కల్పించాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం క్రమశిక్షణాత్మకంగా వ్యవహరిస్తున్నందుకు అభినందించాలి. ఐక్యమత్యానికి, క్రమశిక్షణకు, మతసామరస్యానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం యావద్దేశానికి మార్గదర్శకంకావాలని ఆశిస్తున్నాను అని శ్రీ సంజీవరెడ్డి వివరించారు.

శ్రీ కొండాలక్ష్మణ్ ఈ సమావేశములో కేంద్ర మంత్రి శ్రీ సంజీవరెడ్డికి అభినందన పత్రం అందజేశారు. జాతీయ సహకార [illegible] ఉపాధ్యక్షుడు శ్రీ [illegible] అన్వారీ కూడా శ్రీ సంజీవరెడ్డిని అభినందిస్తూ ఉపన్యసించారు.

మైసూరు, మహారాష్ట్ర సరిహద్దు వివాదం

కేంద్ర హోంమంత్రితో, శ్రీ నందాతో ముఖ్యమంత్రుల చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 10

మైసూరు, మహారాష్ట్ర సరిహద్దు వివాదాన్ని గురించి కేంద్ర హోంమంత్రి శ్రీ జి ఎల్. నందా నేటి ఉదయము 8 గంటల పాటు ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో చర్చలు సాగించారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి.పి నాయక్‌తోపాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా చర్చల్లో పాల్గొన్నారు. మైసూరుముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప కూడా హాజరయినారు.

చర్చలు ముగియలేదు. సాయంత్రము కూడా కొనసాగించబడుతాయని ఉదయం అందిన సమాచారాన్ని బట్టి తెలిసింది.

మధ్యలో చర్చలను ఆపి అరగంట సేపు శ్రీ నందా ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రిని కలిసివచ్చారు.

సెప్టెంబరులో డా. రాధాకృష్ణన్ రష్యా పర్యటన

మాస్కో, ఆగస్టు 10

రష్యాపర్యటనకు రావలసిందిగా అందజేయబడిన ఆహ్వానాన్ని భారత రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ అంగీకరించారు. సెప్టెంబరునెల తొలిభాగంలో ఆయన రష్యాలో అధికారపర్యటనకు రాగలరని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

.....

కొక్కినావద్దకు టర్కీ సేనల దిగుమతి

[illegible]రన సమాచారం కాదని [illegible] ఉపప్రధాని అభిప్రాయం

ఎథెన్స్, ఆగస్టు 10

సైప్రస్ వాయవ్య ప్రాంతంలోగల కొక్కినా సమీపాన టర్కిష్ దళాలు దింపబడుతున్నాయన్న సమాచారం సరైనదికాదని గ్రీకు విదేశాంగమంత్రి స్టావ్‌రోస్ కాస్టోపోలస్ నేడన్నాడు.

సైప్రస్ ప్రాంతీయ జిల్లాల్లోకి టర్కీ నౌకలు ప్రవేశించాయనీ అందువల్ల సైప్రస్ రిపబ్లిక్‌కు ప్రమాదస్థితి ఏర్పడేట్లున్నదనీ అతడన్నాడు.

మైసూర్ ఎం. పి. ల అభ్యర్థన

హుబ్లి, ఆగస్టు 10

మైసూరు మహారాష్ట్ర సరిహద్దు వివాదాన్ని తిరిగతోడరాదని, దీనిని రాష్ట్రాల పునర్నిర్మాణ కమిషన్ జాగ్రత్తగా పరిశీలించిన అనంతరమే నిర్ణయించిందని మైసూరు రాష్ట్ర పార్లమెంటు సభ్యులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

హోస్పేటలో ఈ మైసూరు ఎం. పి.లు రెండు రోజులు సమావేశమై పై అభ్యర్థనను చేశారు.

.....

నేపాల్ నుండి టిబెట్ వాసులు స్వదేశం చేరిక

కాట్మండు, ఆగస్టు 10

1959లో టిబెట్ పీఠభూమిని చైనా ఆక్రమించినప్పుడు నేపాల్‌కు వలస వచ్చిన వంద మంది టిబెట్ దేశీయులు తిరిగి తమస్వదేశానికి వెళ్ళిపోయారు. ఈ టిబెటియన్లు గడచిన ఎనిమిది మాసాలలో నేపాల్ నుండి టిబెట్‌కు వెళ్ళిపోయారు. నేపాల్‌లో మొత్తం 12 వేల మంది టిబెటియన్లు ఉన్నారు.

.....

సోషలిజాన్ని కోరేవారికి కాంగ్రెస్ అధ్యక్షుని విజ్ఞప్తి

భోపాల్, ఆగస్టు 10

ప్రజాస్వామ్య పద్ధతులద్వారా మన దేశంలో సోషలిజం స్థాపించబడాలని అభిలషించే వారంతా కాంగ్రెస్‌లో చేరి సంస్థను బలపరచాలని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ అన్నారు.

భోపాల్‌లో రెండు రోజుల మహాసభను పూర్తిచేసుకుంటున్న సందర్భముగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రజాస్వామిక పద్ధతుల ద్వారా సోషలిజం స్థాపనకు కృషి చేస్తున్నదన్నారు.

వరంగల్లు లేఖ:

ఉద్యమాల పుట్టిల్లు సౌకర్యాలకు అయ్యవారినట్టిల్లు

(గోలకొండపత్రిక విలేఖరి)

వరంగల్లు, ఆగస్టు 10

ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధుల ప్రభుత్వమైనా, లేక మరో ప్రభుత్వమైనా తాననుకున్నది చేయటమేకాని ప్రజలకు కావలసినదేదో చేయటము మాట ఊసుకైనా ఉండటంలేదు. ఒకవేళ ప్రజలకు కావలసిన పనులు చేయకతప్పని పరిస్థితులు ఏర్పడితే, తనకుగాని ఇష్టంలేకపోతే ఎన్నో అవాంతరాలు, సాంకేతిక అనరోధాలు అడ్డువస్తాయి.

ప్రభుత్వం తాను చేయాలనుకున్న పనులకు ఎట్టి అవాంతరాలు, సాంకేతికావరోధాలున్నప్పటికీ ఇది సక్రమమైనదికాదని కోర్టు తీర్పులున్నప్పటికి అవన్నీ అకస్మాత్తుగా సమన్వయమై కూర్చుంటాయి.

వరంగల్ జిల్లా ప్రజల, వారి అవసర సమస్యల విషయంలో ప్రభుత్వం ఇటువంటి వైఖరినే మొదటినుండి అవలంభిస్తున్న దనటానికి ఎన్నెన్నో తార్కాణాలు చూపవచ్చు.

ఒకనాడు కాకతీయులసామ్రాజ్యానికి రాజధానీనగరమై వెలుగొందిన ఈ నగరస్వరూపం నేడు ముక్కోటి ఆంధ్రుల పరిపాలనలో పూర్వపుస్వరూప ఛాయలనైనా కలగిలేదంటే అందరికి ఆశ్చర్యమే కలుగుతుంది. స్వాతంత్ర్యము సిద్ధించి సంవత్సరాలు గడుస్తున్నా చెప్పుకోతగ్గ కొత్త నీటివనరులు, కనీసం మంచినీటి సౌకర్యమైనా ఈ ప్రాంతప్రజలకు లభ్యంకాలేదంటే ఎంత వెనుకబడిఉందోచెప్పనక్కరలేదు.

సేద్య సౌకర్యాలపట నిర్లక్ష్యం

వరంగల్లుజిల్లా జనాభా దాదాపు 11 లక్షలు, 6 తాలూకాలుఉన్నాయి: అవి: వరంగల్లు, జనగామ,మానుకోట, పరకాల, నర్సంపేట, మొలుగు. వరంగల్లు, మానుకోట, జనగామలలో పురపాలక సంఘాలున్నాయి. పరకాల [illegible] వ్యాల లౌన్ కమిటీ [illegible] మేజర్ పంచాయతీ [illegible] వరంగల్ తాలూకాలో ధర్మసాగరం, మొలుగు తాలూకాలో రామప్ప, లక్నారం, నర్సంపేట తాలూకాలో పాఖాల సరస్సులు పూర్వం కాకతీయులు నిర్మించినవే. పరకాల తాలూకాలో చలివాగు ఆనకట్ట నిర్మాణం ఈమధ్యనే చేపట్టబడినది. దీనికిగాను ఒక దశాబ్దం పోరాడవలసి వచ్చింది. పోచంపాడు ప్రాజెక్టు పూర్వపు పథకాన్ని అనుసరించి భారీ ప్రాజెక్టుగా నిర్మాణము జరిగితే పరకాల, వరంగల్, మానుకోట తాలూకాలలో కొన్నివేల ఎకరాల భూమి సేద్యోపయోగానికి వచ్చేదని ఆ మధ్య అందరూ అనుకున్నమాట కాని ఆ అవకాశం ఈనాడు లేనేమోనని భావించవలసి వస్తున్నది. ఈ జిల్లాలో నీటి వనరుల నిర్మాణావకాశాలు దొక్కువగా ఉన్నా ప్రభుత్వం ఉపేక్షాభావాన్నే ప్రదర్శిస్తున్నది.

వరంగల్ తాలూకాలో పుట్టి మానుకోట తాలూకాలోని అనేక గ్రామాల వ్యవసాయోత్పత్తికి పునాదులు కల్పించే ఆకేరుపై ఆనకట్టనిర్మాణం సమస్య ఈనాటిదికాదు కాని అది సాంకేతికావరోధాల పేరిట ఆఫీస్ పైళ్ళలో నలుగుతూన్నది. లేబరి వద్ద శతాబ్దం క్రితం అంటే ప్రణాళికలు, ప్రాజెక్టులు అంటే ఏమిటో తెలియని కాలములో "నాయని" వంశస్థులు ఒకానొక ఆనకట్టకట్టించి చాలా గ్రామాలకు నీటి సదుపాయాన్ని చేకూర్చింది కాని ఆనాడు లేని సాంకేతికావరోధాలు ఈనాడు ఎందుకు అడ్డువచ్చాయో ప్రభుత్వాధినేతలకే తెలియాలి, ఆనాడు నిర్మించిన ఆనకట్ట, కాలువల శిథిలాలు ఆయా గ్రామాలలో నేటికి కన్పిస్తాయి. మానుకోట తాలూకా ప్రజలు చాలా రోజులుగా కోరుతూ వస్తున్న తులారాం ప్రాజెక్టు ఇంకా ప్రభుత్వ పరిశీలనలోనే వుంది. జనగామ తాలూకాలో పెద్దవాగుపై కూడా ఆనకట్ట నిర్మించవచ్చు.

మరికొన్ని నదులపై ఆనకట్టలు నిర్మించే అవకాశాలున్నా వాటిని పరిశీలించవయినా పరిశీలించటం లేదు. వ్యవసాయ నీటివనరుల సమస్య ఇలా ఉంటే త్రాగే నీటిసమస్య దేవుడికే ఎరుక అన్నట్లుగా వుంది-

నగరాలకు మంచినీటికొరత

ఒకలక్షా డెబ్బదివేల పై చిలుకు జనాభాగల వరంగల్ నగరములో త్రాగే నీటి సమస్య అనుదినం విషమరూపం దాలుస్తున్నది. జులై 26న, అకస్మాత్తుగానగరంలోనీటిసరఫరాయే ఆగిపోయింది. గత కొన్నేండ్లుగా ఈ నగరవాసులకు నీటిసమస్య కొరకరానికొయ్యలాగా రూపొందింది. వర్షాకాలం అట్టే ఇబ్బంది లేకపోయినా వేసవికాలములో ప్రజలు మంచినీటి కొరకు పడేబాధ వర్ణనాతీతం. ప్రతి నీటి కొళాయివద్ద నిలువెడులోతు గొయ్యి కన్పడుతుంది. వచ్చేనీరు గంటకు ఒకబిందె నిండుతే మహా యెక్కువ? దాదాపు 80 సంవత్సరాల క్రితం అప్పటి నిజాం కాలంలో రూపొందిచబడిన ఈనీటి సరఫరా పథకం నాటికి నేటికీమాత్రం విస్తరింపబడకపోవటం వల్లనూ, యివ్వవలసిన కనెక్షన్‌లకంటే యెక్కువకనెక్షన్‌లు ఇవ్వటం వల్ల నీటివత్తిడి తగ్గిన కారణముగా యెత్తుప్రదేశాలకు నీటిసరఫరా కాకపోవటంవల్ల ప్రతిచోటా గోతులు త్రవ్వుకోవలసి వచ్చింది- నగరంలోని పరిశ్రమలకు కూడా నీటికరువే ఏర్పడింది- దీన్ని ఆధారముగా చేసుకొని యిక్కడి ముఖ్యపరిశ్రమల్లో ఒకప్రైవేటు అజంజాహిమిల్లు యాజమాన్యంవారు ఒకుతుమహూర్తము చూసి, మాకు ఫ్లీచింగ్ సెక్షన్‌కు సరిపడినంత నీరు లభ్యంకావటము లేదు కాబట్టి ఈ సెక్షన్ను మరో ప్రాంతానికి తరలిస్తామని ప్రకటించారు- యిలా తరలించటం జరిగితే కొన్ని వేలమంది కార్మికులు నిరుద్యోగులు కావలసి వస్తుందికాని అది యింకా జరుగలేదు.

గండి రామవరం ప్రాజెక్టు

గండిరామవరం ప్రాజెక్టు నిర్మించి మార్కాపురం కాలువను ధర్మసాగర్ చెరువులోకి మళ్ళించితే ఇటు వరంగల్ నగరానికి, అటు పరిశ్రమలకూ కావలసినంత నీరు సరఫరా కాగలదని ఎన్నో ఏండ్లనుండి ప్రజలు అభ్యర్థిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవటం లేదు సరిగదా! ఈ సమస్యను పెడచెవినపెట్టినట్టు కనబడుతున్నది. నగరములో జనం త్రాగటానికి నీరుకరువై బాధపడుతున్నారు- మన పురపాలక శాఖ మంత్రి 3 సంవత్సరాల క్రితం వరంగల్‌కు విచ్చేసి 1962 ఆగస్టు 15 నాటికల్లా వరంగల్ ప్రజలకు నీటి కరువు సమస్య ఉండదని బాహాటంగా ప్రకటించి వెళ్ళారు. 1964 కూడా వస్తున్నదికాని పరిస్థితులు మారలేదు. ప్రస్తుత కార్యక్రమాలు శ్రీ అరెర్లి బుచ్చయ్య ఎట్లాగైనాసరే ఈ ఆగస్టు 15నుకల్లా నీటిఎద్దడి సమస్యలేకుండా చేస్తామని తెస్పారు. అందుకు కావలసిన కొత్త పెద్దపైపులు, కొలతలు వగైరా కార్యక్రమాలను ప్రారంభించారు.

జనగామ, మానుకోట, మొలుగు వరకాల, నర్సంపేటలలో మంచినీటి సరఫరా పథకాలను గూర్చి మంత్రులు నాయకులూ, వచ్చినప్పుడల్లా విజ్ఞాపన పత్రాలు ఇవ్వటం ఇప్పటికీ జరుగుతూనే ఉన్నా ఆ పథకాలేవీ ఇంకా ఇప్పుడిప్పుడే అమలుకు వచ్చే సూచనలు ఉన్నట్లు కన్పించటం లేదు.

దుక్కఇనుము ప్రాజెక్టు సమస్య

ఈమధ్య ప్రతిచోటా, పత్రికల్లో దుక్కఇనుము ఫ్యాక్టరీ స్థాపన గురించిన చర్చలే వినవస్తున్నాయి. కొత్త గూడెంలోనా? విశాఖపట్టణంలోనా అని, ఆమాటకొస్తే వరంగల్ జిల్లాలో సహితం దుక్కఇనుంఫ్యాక్టరీస్థాపనకు అవకాశాలు మెండుగాఉన్నా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు వినతి పత్రాలు పంపుకొని ఎన్నికల్లో ఇదొకసమస్యగా రూపొందించినా కాపంతయినా ప్రభుత్వము ఈవిషయాన్ని పరిశీలించినట్లు కనబడదు.

వరంగల్ తాలూకాలోని ఇనుపరాతిగట్లవద్ద ఒకమధ్యతరగతి దుక్కఇనుము కర్మాగారాన్ని నెలకొల్పమని చాలా కాలముగా ఈ ప్రాంత ప్రజలు ప్రభుత్వాన్ని, ప్రజానాయకులనూ కోరుతూ వచ్చారు ఐనా ఈ అంశంపై ఎవరూ పట్టింపు చూపటం లేదు. ఈ తాలూకాలో ఇటువంటి ఫ్యాక్టరీ ఏర్పాటుకు కావలసినంత ముడి సరుకు, విద్యుత్ సరఫరా, నీటి వనరులు అనేకం ఉన్నా ప్రభుత్వం తన సుముఖతను మాత్రం చూపటం లేదు. కనీసం పరిశీలనలయినా జరిపించలేదు. మానుకోట తాలూకాలో సహితము ముడి సరుకు విపరీతంగా వుందని ఇక్కడినుండి ఇతర ప్రాంతాలకు సహితము ఎగుమతి చేయబడుతున్నదని, ఇక్కడ ఫ్యాక్టరీ నిర్మిస్తే బాగుంటుందని ఆ ప్రాంత ప్రజలు సహితము ప్రభుత్వానికి ఎన్నో తడవలు మొరపెట్టుకునా రు కాని ఫలితం శూన్యంగానే వుంది.

గ్రామీణ పారిశ్రామిక వాడలు

1961 62 లోనే మంజూరీ అయిన గ్రామీణ పారిశ్రామికవాడలనిర్మాణం సమస్య ప్రభుత్వం ఎంతవరకూ అమలు పరిచింది అనే దానికి నిదర్శనం "మొలుగు" కనిపిస్తుంది. 1963 ఏప్రిల్ మొదటి వారంలో ఇచటికి వచ్చిన అప్పటి రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ యం. యస్. లక్ష్మీనరసయ్యగారు "ప్రతి జిల్లాలోను ఒక్కొక్క గ్రామీణ పారిశ్రామిక వాడలను మూడవ ప్రణాళికా కాలములో నెలకొల్పే ప్రతిపాదనను ప్రభుత్వం చేపట్టినదని, 1961-62 లోనే వీటికి మంజూరీ అయినదని, ఇటువంటి పారిశ్రామికవాడే మొలుగులో నెలకొల్పబడుచుందన్నారు. కాని ఇంతవరకూ కార్యరూపం దాల్చలేదు. దీనికంటే ముందుది 1961 లోనే జనగామలో నెలకొల్పటానికి మంజూరీఅయిన సహకార పారిశ్రామికవాడ స్థాపనా వ్యవహారం కూడా ఆ ప్రాంత ప్రజలకు అక్కరకురాని చుట్టంగానే ఉండిపోయింది. ఇది ఇట్లాఉండగా ఆ మధ్య జిల్లా పరిషత్తువారు వరంగల్ నగర పరిసరాలలో పరిశ్రమలు నెలకొల్పటానికిగాని భూమిని సేకరించారు. కాని ఆ సేకరణ ఎంతవరకు ఫలించిందో? అట్టి స్థలంలో ఎన్ని పరిశ్రమలు నెలకొల్పటం జరిగిందో ఏ ఒక్కరికీ తెలియదు. కేవలం ఇది పత్రికల్లో, పైళ్ళలోమాత్రమే నిల్చిఉంది. వరంగల్లులో నెలకొల్పబడిన పారిశ్రామికవాడలోని యూనిట్లకు సరిపోయేటంత కోతాలు కేటాయించబడటంలేదని, అందువలన పరిశ్రమలను నడుపడం కష్టమౌతున్నదని, ఆంధ్రప్రాంతంతో పోల్చిచూస్తే ఇక్కడ కేటాయించే కోతాలు చాలా తక్కువ అని, పారిశ్రామిక వేత్తలు టున్నారు. ఒక్క నెల్లూరు జిల్లాకు కేటాయించే స్టేన్ లెస్ స్టీల్ కోతా తెలంగాణా మొత్తానికి కేటాయించబడుచున్నట్లు కూడా పేర్కొనబడింది. ఇందువల్ల ఏ స్టీటులోని యూనిట్ దారులు కావలసినంత ముడి సరుకు లేనందున ఉత్పత్తులు చేయలేక, నష్టానికి గురై యూనిట్లను మూతవేయవలసివస్తున్నది. యూనిట్ల రెటు కూడా అధికంగా నేవుందని యూనిట్ దార్లు అంటున్నారు.

ఈ జిల్లాలో ఏ నిర్మాణాత్మకమైన చర్య తీసుకోవాలన్న పెద్ద రాద్ధాంతం, సిద్ధాంతాలు జరిగితేనేకాని అమీ, తుమీ తేలదనేది అనేక విధాల స్పష్టముగా తెలుపుతూనే ఉంది. విశాలాంధ్ర కావాలన్న వాంఛ ఇక్కడే ప్రారంభమైంది. అది సిద్ధించింది. తెలంగాణా వాదం ఇక్కడే ఆవిర్భవించి తెలంగాణా అవసరాలకు, దాని రక్షణకు ప్రాంతీయసంఘం ఏర్పాటుతో అస్తమించింది.

పసేమిరా నీలుకాదని, తిరుపతిలో స్థాపిస్తామన్నా మెడికల్ కాలేజీని, ప్రాంతీయ ఇంజనీరింగ్ కాలేజీను ప్రజలు ఇక్కడ నిల్పుకోగల్గారు కాని ఈనాడు వారిలో ఆ శక్తిసన్నగిల్లలేదు, [illegible] సంఘం సాధిస్తుందా అనే భ్రమ ఉంది. అది అట్లాగే ఉంటుందా లేక కొలిగిపోతుందా వేచిచూడాలి.

తెలంగాణా ప్రాంతీయసంఘం ప్రాధాన్యం

తెలంగాణా ప్రాంతీయ సంఘము ఒక విచిత్ర వ్యవస్థగా రూపొందిందని ఒక శాసనసభ్యుడు అన్నారు. అది మంత్రులచేతిలో ఇనిరిపారవేసే రాయిలాగా రూపొందినదని ఆయన వాఖ్యానించాడు. ఆయన ఇంకా ఇలా అన్నాడు.

ఆంధ్రప్రదేశ్ అవతరణ జరిగితే తెలంగాణా అవసరాలు అడుగున తడగలవని అట్టిది జరుగకుండా పర్యవేక్షించేందుకు భారతాధ్యక్షులు ప్రాంతీయ సంఘాన్ని ఏర్పాటుచేశారని, కాని ప్రభుత్వం అనేకవిషయాలలో ప్రాంతీయసంఘం సిఫారసులను సమగ్రముగా అంగీకరించినట్లు కనబడదు. తెలంగాణా నిధులను చాచావు 40 కోట్లదాకా ప్రభుత్వం వాడుకొన్నదని అందోళనజరిగితేగాదు. తప్పు తప్పు 22 కోట్లదాకా వాడుకొన్నామని అంగీకరించింది. తెలంగాణా రెవిన్యూ ఆదాయం 44 కోట్లుకాగా వ్యయం 40 కోట్లే కనిపిస్తున్నాయి. మిగతా 4 కోట్లు తెలంగాణా నిధులలో కలుపుకున్నాకోతేదో తెలియదు. పైరెండు సమస్యలను అడిగేవాడుకే లేదు. తెలియచెప్పేవారుకూడా లేరు. మరోక ఇంజనీరింగ్ కళాశాల తెలంగాణములోని నిజామాబాదులో స్థాపించ

తూర్పు పాకిస్తాన్‌లో వరదల స్థితి

ఢాకా, ఆగస్టు 10

తూర్పు పాకిస్తాన్‌లో నదులనీరు ఇంకా పొంగడంతో వరద దెబ్బకు గురి అవుతున్న ఆరు జిల్లాలపరిస్థితి మరింత తీవ్రమైంది. ఈ సంవత్సరం తూర్పు పాకిస్తాన్‌కు వరదదెబ్బ తగలడం ఇది మూడవసారి. ఈవరదలవల్ల జాదాపు ఇరువదిలక్షలమంది ఇబ్బందులపాలవుతున్నారురంగపూర్, కోమిలా, సిల్హట్, ఫరీద్‌పూర్, పాట్నా జిల్లాలలో పెక్కు గ్రామాలు వరదలవల్ల పూర్తిగా తుడిచిపెట్టుకొని పోయినవి. టిస్టా ధాలేశ్వరి, జమున, సీతాలక్ష్యనదులు పొంగి ప్రవహిస్తున్నాయి. ఢాకానగరములోని పల్లపు ప్రాంతాలు నారాయణ్‌గంజ్‌లోని పెక్కు భాగాలు మోతాదులోకు నీటిలో మునిగిఉన్నాయి. మానిక్‌గంజ్ మున్షిగంజ్‌పట్టణాలలోకిగూడా వరదనీరు వస్తున్నదట ఇంతవరకు ప్రాణనష్టం ఏమీకలుగలేదు ఢాకా నారాయణగంజ్‌లలోని పల్లపుప్రాంతాల ప్రజలు పాఠశాలలు కళాశాల భవనాలలో తలదాచుకుంటున్నారు.

సూపర్ సానిక్ విమాన చోదకులకు శిక్షణ

లండన్, ఆగస్టు 10

గంటకు 1,500 మైళ్ళుపోయే కన్‌కార్డు విమానాన్ని నడపడంలో చోదకులకు శిక్షణను లండన్ విమానాశ్రయంలో బ్రిటిష్ ఓవర్ సీస్ ఎయిర్వేస్ కార్పొరేషన్ ప్రారంభించింది. 68,00 అడుగుల ఎత్తులో కన్‌కార్డు వేగంతో పోతున్నట్టు కనిపించే నకిలీ విమానంలో భూమిమీదనే ఈ చోదకులు శిక్షణ పొందుతున్నారు. నకిలీ విమానం డెక్‌లో చోదకులు కూర్చుంటారు. కిటికీలను మూసివేస్తారు. విమానాశ్రయం ఉదరం నుంచి ఇచ్చే సందేశాలవంటి సందేశాలను ఆపరేటర్ ఇస్తాడు. ఆదేశాల ప్రకారం కన్‌కార్డు విమానాన్నే నడుపుతున్నట్లు మరలను వీరు త్రిప్పుతారు. .....

200 మంది అస్సాం పి.ఎస్.పి. సభ్యులు కాంగ్రెసులో చేరిక

గౌహతి, ఆగస్టు 10

ప్రజా సోషలిస్టు పార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీ హరేశ్వర్ గోస్వామితో సహా అస్సాంలోని 200 మంది పి.ఎస్.పి. సభ్యులు కాంగ్రెసులో చేరారు.

రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్

No. D/8089/63. కార్యాలయము మహబూబాబాద్

నోటిఫికేషన్

విషయము :- కీ. శే. శ్రీ గంప గోపాలాచారి

ఇనాందార్, ఆలేరు గ్రామము. తా॥ మహబూబాబాద్, జి॥ వరంగల్ (అం. ప్ర.)

ఇందుమూలముగా తెలియపరచునది యిదిగదా కీ. శే. గంప గోపాలాచారి ఇనాందార్ మహబూబాబాద్ తాలూకా ఆలేరు గ్రామ వాస్తవ్యుడు సర్వే నం. 149 పై గల 1 ఎ. 26 గుంటల భూమికి హక్కుదారుడు. ఆతడు తేది 11-2-1954 న మరణించినాడు.

సక్సెషన్ కేసులో శ్రీ గంప లక్ష్మణాచారిగారు తేది 7-9-1954 రోజున దరఖాస్తు పెట్టుకొన్నారు.

కావున ఎవరికైన ఏవిధమైన అభ్యంతరములున్నచో యీ నోటిఫికేషన్ తేది నుండి ఆరువారముల లోపున పై కార్యాలయములో తెలుపుకొనగలరు. ఆ తదుపరి వచ్చు ఫిర్యాదులు అంగీకరింపబడవు. చట్ట రీత్యా చర్య తీసికొనబడును.

రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్,

మహబూబాబాద్.

ఇండియన్ ఏర్‌లైన్స్ కార్పొరేషన్ బేగంపేట

మోటార్ వాహనముల అమ్మకం

నడుస్తున్న స్థితిలోవున్న 1948 మోడల్ కమర్ ప్యాసింజర్ కోచ్ ఒకటి 18-8-64 సా॥ 2-0 గం॥ వేలం చేయబడును. ఈ వాహనమును వారంరోజులు ఉ॥ 11-0 నుండి 16-0 గం॥ శనివారం ఉ॥ 10-0 నుండి 12-0 గం॥ కు తనిఖీ చేసుకోవచ్చును.

ఇతర వివరములకు :

స్టోర్స్ సప్లయీస్ ఆఫీసర్

ఇండియన్ ఏర్‌లైన్స్, బేగంపేట, హైదరాబాద్-19 లో సంప్రదించగలరు.

బిహార్‌లో ఘోరమైన వరద బీభత్సం

లభించినంతవరకు తక్షణమే ఆహారధాన్యాల సప్లయి జరుగుతుందని కేంద్ర ఉపమంత్రి వాగ్దానము

పాట్నా, ఆగస్టు 10

కేంద్రప్రభుత్వ డిప్యూటీ ఆహార మంత్రి శ్రీ డి.ఆర్. చ్యవన్ నిన్న బిహార్ రాష్ట్రంలో తీవ్రంగా వరద ప్రమాదానికి గురైన ప్రాంతాలను విమానంమీదుగా పరిశీలించారు. లభించినంతవరకు కేంద్రప్రభుత్వం వరదపీడిత ప్రదేశాలకు ఆహారపదార్థాలు సప్లయి చేయబడుతాయనీ కూడా శ్రీ డి.ఆర్. చ్యవన్ తెలిపారు.

బిహార్‌లోని దర్భాంగా ముజఫర్‌పూర్ జిల్లాలు వరదలవల్ల ఎక్కువగా దెబ్బతిన్నాయి.

రెండున్నర గంటలపాటు విమానంలో వరదప్రాంతాల మీద తిరిగివచ్చిన శ్రీ డి.ఆర్. చ్యవన్ ఆ ప్రాంతాల పరిస్థితి చాలా విషాదమయంగా ఉందనీ తక్షణ సహాయం అవసరమనీ అన్నారు. ఉత్తర బిహార్‌లోని తిరుహుత్ డివిజన్‌లో వెయ్యి చదరపుమైళ్ళ ప్రాంతము ముంపుపాలైందని ఆయన చెప్పారు దర్భాంగా జిల్లాలోనే 4 లక్షల ఎకరాలందు పంటదెబ్బతిన్నది. 1.60 లక్షల టన్నుల వరిపంట ధ్వంసమైనట్లు అనుమానించబడుతున్నదిదర్భాంగా నగరమైతే నీళ్ళలో తెలుతున్నట్లే ఉంది

ఉత్తర బిహార్‌లోని వివిధ ప్రాంతాలనుండి వేరుతున్న సమాచారాన్ని బట్టిచూస్తే 1.5 మిలియన్ల ప్రజలు వరదలవల్ల నష్టపోయారనీకర్యాంగా, చాంపరాన్ ముజఫర్పూర్, మాంఘీర్, పూర్ణియా జిల్లాల్లోని 1500 చదరపు మైళ్ళ ప్రదేశంలో కనీసము 1500 గ్రామాలు మునిగిపోయాయని అంచనావేయబడుతున్నది.

భాగమతి, కోసి, కమలాబలన్ గండకీ, నిక్రహానా, మాసాన్, తిలావే, బురీగండకీ, మహానది, పూల్ హర్ నదులన్నీ పొంగిపొర్లుతున్నాయి.

మెకానికల్ ఇంజనీరింగ్ పరికరాలు

1966 లో దాదాపు 5 కోట్ల పౌన్లవిలువకు ఇండియా కొనుబడి

లండన్, ఆగస్టు 10

1963 లో బ్రిటన్ నుంచి పౌ 24,40,01,000 విలువలు చేసే మెకానికల్ ఇంజనీరింగ్ సరంజామా కామన్ వెల్త్ దేశాలకు ఎగుమతి అయినవి. వీటిని ఎక్కువగా కొన్న దేశాలలో రెండవది ఇండియా- పౌ4,80,00,000ల మెకానికల్ ఇంజనీరింగ్ సరంజామాను భారతదేశం కొన్నది- పౌ 5,40,00,000 ల మెకానికల్ ఇంజనీరింగ్ పరికరాలను ఆస్ట్రేలియా కొన్నది.

బ్రిటన్ ఉత్పత్తి పరిశ్రమలన్నింటిలోనూ పెద్దది మెకానికల్ ఇంజనీరింగ్ పరిశ్రమ. ఈ పరిశ్రమలో తయారయ్యే సరంజామా గత 10 సంవత్సరాలలో నూటికి 8 వంతుల చొప్పున అయేటికాయేడు పెరుగుతూ వచ్చినది.

కిందటి సంవత్సరం మొత్తం పౌ280 00,00,000లు చేసే మెకానికల్ ఇంజనీరింగుసరంజామాతయారైనది-పౌ85,90,00,000ల సరంజామా ఎగుమతి అయినది- అంటే బ్రిటన్ నుంచి జరిగిన మొత్తం ఎగుమతులలో నూటికి 21 వంతులు.

ధరల వ్యతిరేక ఆందోళనపరుల విడుదల చేయాలి

ప్రభుత్వానికి భూపేశ్ గుప్త విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 10

ఆహార ధాన్యాలు అధిక ధరల ఆందోళన ఉద్యమాల కింద అరెస్టు చేయబడిన వారిని ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని భూపేశ్ గుప్త ఎం. పి. నేడు కోరారు.

ఆహార ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా ఆందోళన చేసేవారిపై దేశరక్షణ నిబంధనల కింద చర్యతీసుకొనడం కన్నా ఘోరమైనది ఇంకేమి లేదని వీరన్నారు. ఆందోళనలు, ప్రదర్శనలు నేడు జాతీయ అవస్యకతగా మారాయి. ప్రభుత్వ ప్రజాందోళనల అణచ ప్రయత్నించడంవల్ల దానినిజాయితీని శంకించవలసి వస్తుంది. —....

బ్రిటిష్ ఫ్యాషన్లలో భారతీయ ముడి పట్టు వాడకం

లండన్, ఆగస్టు 10

రాణికి బూట్లను తయారు చేసే హెచ్. అండ్ ఎమ్. రేయిన్ లిమిటెడు చేతితో అల్లిక పనిచేసిన భారతీయ ముడిపట్టును ఉపయోగించి తయారుచేసిన సాయంకాల పాదరక్షలను లండనులో ప్రదర్శించినారు. లండనులో ఫాషన్ నమూనాలను రూపొందించే సంస్థల ఆధ్వర్యాన ఈ ప్రదర్శన ఏర్పాటైనది- లండన్‌లో భారతీయ ముడిపట్టును ఈ విధముగా ఉపయోగించడం ఇదే మొదటిసారి అని అంటున్నారు.

అల్లికలతో అలంకరించిన ముడి పట్టును ప్రత్యేకం దిగుమతిచేసి ఈరకం పాదరక్షలను తయారుచేసినారు.

ఈ పాదరక్షల అందానికి పరితూగే చేతిపంచులను కూడా భారతదేశము నుంచి తెప్పించి ప్రదర్శనలో చూపించినారు.

యుద్ధ విరమణకై టర్కీ-సైప్రస్‌లకు భద్రతా సంఘ విజ్ఞప్తి

న్యూయార్కు, ఆగస్టు 10

సైప్రస్‌లో తక్షణం యుద్ధవిరమణ పాటించి శత్రు చర్యల విస్తరణకు తోడ్పడే ఎట్టి చర్యలనూ ఎవ్వరూ గైకొనరాదని అన్నిదేశాలనూ కోరుతూ భద్రతా సంఘం అత్యవసర సమావేశములో తీర్మానించింది.

నిన్న ఆదివారమైనప్పటికీ భద్రతా సంఘం ప్రత్యేకంగా సమావేశం జరిపి సైప్రస్ తీవ్రతను గురించి చర్చించింది.

అమెరికా, బ్రిటన్లు కలిసి ప్రతిపాదించిన తీర్మానాన్ని భద్రతా సంఘం ఆమోదించింది. రష్యా, చెకోస్లావేకియాలు మాత్రం ఓటుచేయలేదు.

నిన్న ఉదయం వాయిదాపడిన భద్రతా సంఘం తిరిగి నిన్న కూడా టర్కీ విమానాలు సైప్రస్‌మీద తీవ్రముగా బాంబులువేసి పలువురి ప్రాణనష్టానికి, ఆస్తినష్టానికి కారణమైన పరిస్థితుల అనంతరం మళ్ళీ అత్యవసర సమావేశం జరిపింది. సభ్యరాజ్యాల వారు తమతమ ప్రభుత్వాలతో సమాలోచనలు సాగించే సౌకర్యానికిగాను నున్న భద్రతాసంఘం మూడుసార్లు సమావేశాన్ని మధ్యలో ఆపింది.

నిన్న భద్రతా సంఘ సమావేశము ప్రారంభం కాగానే అధ్యక్షుడు నిక్సన్ అన్ని సైనికచర్యలనూ నిలిపివేయాల్సిందిగా టర్కీకి యుద్ధ విరమణను పాటించాల్సిందిగా సైప్రస్ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశాడు.

భద్రతా సంఘంలో మొట్టమొదటి సారిగా నిన్న గ్రీకు రాయబారి డిమిట్రియోస్ అల్టిమేటం ప్రకటించాడు. మధ్యాహ్నము 8 గంటలలోగా టర్కీ తన బాంబింగ్ చర్యలను నిలిపివేస్తేనే తప్ప లేకుంటే గ్రీకు ప్రభుత్వం జోక్యంతీసుకొని సైప్రస్ ప్రభుత్వానికి సాయపడుతుందని ఈ అల్టిమేటంలో తెలుపబడింది. టర్కీ ప్రతినిధి ఎర్లాప్ ఉద్దేశాన్ని చూపించకుండా జాగ్రత్తగా మాట్లాడుతూ తాము ప్రివెంటివ్ చర్యగానే బాంబింగ్ చర్యలకు పూనుకోవలసి వచ్చిందని తిరిగి తన వాదననే వెల్లడించాడు.

సైప్రస్ ప్రతినిధి జెనాన్ రోసిడెస్ మాట్లాడుతూ టర్కీ విమానాలు రెండు ఆసుపత్రుల మీద కూడా బాంబులువేశాయనీ అయితే ఈ చర్య యుద్ధచర్యకాక మరొకటి అవుతుందా అని సవాల్ చేశాడు.

అమెరికా ప్రతినిధి అడ్లాయ్ స్టీవెన్సన్ ఆంగ్లో అమెరికన్ తీర్మానానికి ఎట్టి అభ్యంతరాలూ ఉండకుండా మూడుసార్లు సవరణలు తెచ్చాడు.

రష్యా ప్రతినిధి ప్లాటన్ మొరొజోవ్, చెకోస్లావేకియా ప్రతినిధి జె. హాజెక్‌లు సైప్రస్‌లో సైప్రస్ ప్రభుత్వము తీసుకుంటున్న చర్యలను టర్కీ దండయాత్రను ఆంగ్లో అమెరికన్ తీర్మానములో సమాన స్థాయికి తెచ్చి మాట్లాడుతున్నట్లవుతున్నదనీ ఇది సమితి ఛార్టరుకు విరుద్ధమనీ అన్నారు.

ధరల పెరుగుదల జటిలమైన సమస్య

ప్రభుత్వం తగుచర్యలు తీసుకుంటున్నదని కేంద్ర హోం మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 10

ఎక్కువ కరువు భత్యాన్ని గూర్చి కేంద్ర ప్రభుత్వోద్యోగులు ఆందోళన చేయబూనడం సమంజసంగాలేదని ప్రభుత్వం పూర్తి సమస్యను పునరాలోచింప బూనుకున్నదని హోంమంత్రి శ్రీ జి.ఎల్. నందా ఇక్కడ తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు కార్మికులు అధిక ధరల భారాన్నితగ్గించుటకు కరువుభత్యాన్ని హెచ్చించాలని ఈ నెల 12 వ తేదీన ప్రదర్శనల జరుపనున్నారు. శ్రీ నందా ఈ నిర్ణయంపై వ్యాఖ్యానిస్తూ సమ్మెలు, ప్రదర్శనల జరుపడం బాధ్యతా రహితమైన చర్య అన్నారు. ఉత్పత్తికి భంగం కలిగించరాదని ఆహార ధాన్యాల రవాణాకు అంతరాయాన్ని కలిగింపగూడదని రక్షణ సంస్థలు మరియు అత్యవసర సర్వీసులలో పనిచేసే వారు ఇట్టి చర్యలకు దిగడం ఏ మాత్రం తంతవ్యంకాదని అన్నారు.

ఆహార ధాన్యాల ధరలు పెరుగడం వల్ల ఒక్క రైతులకు మినహా ఇతరులకు చాలా ఇబ్బంది కల్గుతున్నది. ఇందువల్లనే ఉద్యోగస్థులు కరువు భత్యాన్ని పెంచమని కోరుటకు అస్థారం ఏర్పడుతున్నదని ధరల పెరుగుదల అన్నది నిస్సందేహంగా జటిలమైన సమస్య. ఇది ప్రజలలో ఏ ఒక్క వర్గానికిగాని లేక ఏ ఒక రాజకీయపార్టీకి గాని చెందినది కాదు. ప్రభుత్వం ఈ సమస్యా పరిష్కారానికి కొన్ని చర్యలు తీసుకుంటున్నది. కొద్ది వేతనముగల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కరువు భత్యాన్ని ఆహార ధాన్యాల ధరల పెరుగుదల దృష్ట్యా పెంచింది. ఇంకా సహాయం ఇవ్వడం అవసరమా లేదా? ఆలోచించుటకు ఒక ట్రిబ్యూనల్‌ను నేసింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఈ కారణాలవల్ల ఎట్టి ఆందోళనకు దిగరాదు అని అన్నారు శ్రీ నందా.

బొంబాయిలో ఎల్. ఐ.సి. ఉద్యోగుల ప్రదర్శనలు

బొంబాయి, ఆగస్టు 10

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ బొంబాయి. డివిజన్ ఆఫీసర్లు దాదాపు 7 వందల మంది ఎల్.ఐ.సి ప్రధాన కార్యాలయం "యోగక్షేమం" ముందు ప్రదర్శనలు జరిపారు. వీరు కరువుభత్యాన్ని జీవనవ్యయసూచికతో లంకెపరచాలని కోరారు.

ఇన్సూరెన్స్ ఫీల్డువర్కర్ల జాతీయ ఫెడరేషన్ ఆదేశంపై ఈ ప్రదర్శనలు ఏర్పాటు చేయబడినవి.

సీనియర్ జర్నలిస్టు శ్రీ ఎ. కె. అయ్యంగార్ మృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 10

బహుకాలముగా పత్రికా రంగంలో కృషిచేస్తున్న సీనియర్ జర్నలిస్టు శ్రీ ఎ. కె. అయ్యంగార్ ఈఉదయం ఇక్కడ మరణించారు. ఆయన వయస్సు 65. అధికమయిన రక్తపు పోటువలన గతరాత్రి ఆయనను ఆసుపత్రిలో చేర్చారు. శ్రీ అయ్యంగార్ పి.టి.ఐ., ఎ.పి.ఐ లకు సంబంధించి బహుకాలముగా పనిచేస్తున్నారు.

హైదరాబాద్-ఎ

బుధవారం, ఆగస్టు 12

405.4 మీ (740 కిలోసై)

ఉ॥6.30 సుప్రభాతము 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని: 6-55 సూక్తిముక్తావళి: 7-00 తె-వా, 7-15 సంకీర్తనం, (భక్తి పాటలు), 7-30 టి. చౌడయ్య, వయొలిన్, 7-45 డి.శంకరాబాయ్: ఖయాల్, 8-00 ఆం-వా: 8-15 బృందగానము. 8-30 వి.ఆర్.ధనం, 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు, ఉర్దూ, 12-15 హైదరాబాదు ఎ వలె, 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి కిలే), 1-00 మహిళా సమాజం, 1-30 పద్మావతి గోష్ఠి, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00కన్నడ లోకలకు, 2-10 ఉ-వా, 2-20 సుబ్బ సంగీత్, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 వస్తుతాంశము,6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమం, 7-30 చిత్రసీమ 6-00 నాటిక [విజయవాడ నుండి కిలే], 8-30 డి. శంకరాబాయ్: ఖయాల్, 8-55 వస్తుతాంశము, 9-00ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఆంగ్లములో, 9-45 నాటిక (ఉర్దూ), 10-15 డి. శంకరాబాయ్: ఖయాల్, 10-30 ఆం-వా, 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

89.42 మీ (8365 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాదు, ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాదు ఎ వలె, 9-00 ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 11-45 నేతి శ్రీరామశర్మ, 12-30 హైదరాబాదు ఎ వలె, 1-30 నేతి శ్రీరామశర్మ, 1-40 హైదరాబాదు ఎ వలె, షేక్ లాలూసాహెబ్: నాదస్వరం,2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 8-30 వి.ఆర్.ధనం, 8-55 హైదరాబాదు ఎ వలె, 9-15 ఆంగ్లములో, 9-30 హైదరాబాద్ ఎ వలె, 9-45 షేక్ లాలూసాహెబ్: నాదస్వరం, 10-30 హైదరాబాదు ఎ వలె, 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాదు-సి

245.9 మీ (1220 కిలోసై)

(వివిధ భారతి కిలే)

విజయవాడ

357.1 మీ [840 కిలోసై]

ఉ॥ 6-30 కు భోదయం, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని, (హైదరాబాద్ నుండి కిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00తె-వా, 7-15 చతురంగం, 7-30 ఎ. మనోరమ: వయొలిన్, 8-00 ఆం-వా, 8-15 లలిత సంగీతం, (హైదరాబాద్ నుండి కిలే), 8-30 హైదరాబాద్ వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజం. (హైదరాబాదు నుండి కిలే). 1-30 గానసుధ. 1-40 హిం-వా, 1-50 తె-వా 2-00ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు,6-15 వస్తుతాంశము, హైదరాబాదు నుండి కిలే), 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఫిల్మ్ సంగీతం, 7-45 హిందీకావ్యమేదీరరస్, ప్రసంగం (హిందీ) వడ్డపర్తి చలపతిరావు, 8-00 ప్రతిజ్ఞ నాటిక రచన: ఘనశ్యాముల ప్రసాదరావు, 8-30 రాగరసం, 8-55 వస్తుతాంశము, 9-00 ఆం-వా, 9-15 ఆంగ్లములో, 9-25 విరామ సంగీతము, 9-30 (ఢిల్లీ నుండి కిలే), 9-45లలిత సంగీతము.వి. లక్ష్మి 1-00 ఎ.మనోరమ: వయొలిన్, 10-30 ఆం-వా, 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ-బి

200 మీ(1500 కిలోసై)

(వివిధ భారతి కిలే)

కడప

265.5 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా॥ 6-00 నుండి రా॥9-30 వరకు

4వ సంయుక్త వారం

ఫిలిమ్‌యుగ్స్ :

ఆయా మిలన్ కి బేల

(ఈస్టుమన్ కలర్)

తా: రాజేంద్రకుమార్, సైరాబాను, ధర్మేందర్, నజీర్ హుస్సేన్, శశికళ, సుందర్.

దర్శకత్వం :

మోహన్ కుమార్

సంగీతం :

శంకర్ జైకిషన్

జమ్‌ఖాన్ మహల్

(పూర్తి ఏర్‌కండిషన్డు) హైదరాబాద్

మినర్వా

నిజాం హైదరాబాద్

ఆటలు: 3-00, 6-00, 9-30.

మరియు హబీబ్ టాకీస్ - నాందేడ్

8 వారముల వరకు కాంప్లిమెంటరీలు చెల్లవు.

—ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్.

నేటి రాత్రి

షేక్ ముక్తార్ ప్రొడక్షన్స్:

బిర్జు ఉస్తాద్



తా: షేక్ ముక్తార్, చంద్రశేఖర్, విజయచౌదరి, ఉమాదత్, ముక్తి, మినోముంతాజ్.

రచన మరియు దర్శకత్వం :

మనూదేశాయ్

సంగీతం :

కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

అశోక్ మనోహర్

హైదరాబాద్ నిజాం హైదరాబాద్

ఆటలు : 3-30, 6-30, 9-30

మరియు ముకరం టాకీస్ - జాల్నా

—మ్యూజికల్ ఫిలిమ్స్ విడుదల.

ఆటలు: 3-15, 6-00, 9-15.

ఆగస్టు 13 నరకు

ప్రతిరోజు ఉ॥ 11-30 కు

శ్రీరామకృష్ణ ప్రొడక్షన్స్:

టెక్సీ రాముడు

(తెలుగు)

తా: ఎన్. టి. రామారావు దేవిక, జగ్గయ్య, రేలంగి, గిరిజ, రాజనాల.

కమల్ - హైదరాబాద్

14-8-64 మ॥ 12-30 కు గొప్ప విడుదల

డీలక్స్ ఫిలిమ్స్ ప్రెజెంట్ మోహన్ సైగల్ యొక్క

మజ్బూర్

దర్శకత్వం : నరేంద్రసూరి సంగీతం : కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

తా॥ వహీదారెహమాన్, విశ్వజీత్, నాజ్, లలితాపవార్, రాజేంద్రనాథ్

ప్యాలెస్ ప్యారడైజ్

హైదరాబాద్ ఏర్-కండిషన్డు, సికింద్రాబాద్

శుక్రవారం నుండి ఆదివారం వరకు 4 ఆటలు :

12-30, 3-30, 6-30 9-30

—కపూర్చంద్ అండ్ బ్రదర్సు రిలీజ్

నేటిరాత్రి నేటిరాత్రి

భరణీస్:

లైలా మజ్నూ (కొత్త ప్రింటు)

తా: నాగేశ్వరరావు, భానుమతి, శ్రీరంజని, సి. ఎస్. ఆర్. ముక్కామల, శివరావు.

దర్శకత్వం : రామకృష్ణ.

కమల్ - హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు : 3-30, 6-00, 9-30. C.P.



విజయవాడ లేఖ:

మంచిబియ్యందొరకక ప్రజల ఇబ్బందులు

మంత్రి శ్రీ ఆలపాటి పర్యటన వివరాలు

-గోలకొండ పత్రిక ప్రత్యేక ప్రతినిధి-

విజయవాడ, ఆగస్టు 10

విజయవాడలో గత రెండు రోజులుగా ముతక రకాల బియ్యం దొరకడం లేదు. ఒకవేళ దొరికినా అవి చాలా అధ్వాన్నంగా వుంటున్నాయి. వాటిని మళ్ళీ మరబట్టించడం, బాగు చేయించడం అవసరంగా కనిపిస్తున్నది. దానిలో చాలనినంత తరుగు-ఈ కారణంగా బియ్యం గిట్టింపు ధర వినిమయ దారుకు మరీ పెరుగుతుంది.

చౌకదుకాణాలవద్ద గంటల తరబడి నిలబడితేగాని రెండు మంచి బియ్యం కిలోల బియ్యం దొరకడం లేదు. దీనికి తోడు గతనాలుగు రోజులుగా ఇక్కడ "రాబాటు" పనులు ఎక్కువగా కురుస్తున్నాయి. వర్షంలో తడిసి కూడా చౌక బియ్యంకోసం ప్రజలుపడిగాపులు కాస్తున్నారు.

బియ్యం ధరలు ప్రభుత్వం ప్రకటించిన తర్వాత మామూలుగా దొరికే రకాలు దుకాణాలలో దొరకడంలేదు. ఈ "ధరలు" హైదరాబాద్‌లో వ్యాపారం చేసేవారికి లాభసాటిగా ఉన్నాయని ఇక్కడ వారు అభిప్రాయపడుతున్నారు.

బియ్యం ధరలతోబాటు గోధుమ ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. కిలో ఒక రూపాయికి, అంతకుమించి అమ్ముతున్నారు.

వంటనూనెలు ధరలుకూడా బాగా పెంచాడు. నువ్వులనూనె పీపాలకొద్దీ రూపాయల డబ్బైదు అయిదు వరకూ పైనలు అమ్ముతున్నారు. వేరుశనగ నూనె కూడా బాగా పెరిగింది.

పప్పుల ధరలు అసలు కొనుక్కొనే స్థితిలో లేవు. పెసరపప్పు కిలో ధర పెరిగింది.

కూరగాయలు మాత్రం....!

కూరగాయల మార్కెట్‌లో ధరలు కూడా మండిపోతున్నాయి. మామూలుగా బీరకాయలు, దొండకాయలు, బెండకాయలు మించి ఇతర కూరలు రావడం లేదు. బీరకాయలు పీపా 50 వరకూ పైనలు అమ్ముతున్నారు. అలాగే గోంగూరకూడా అమ్ముతున్నారు. పొట్లకాయ ఒక్కంటికి 20 పైసలు వుంది.

దేవాలయాలపై మంత్రి ఆలపాటి ఆకస్మిక తనిఖీ

రాష్ట్రప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకటరామయ్య గత వారంలో ఆకస్మికంగా బందరువెళ్ళి శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని తనిఖీ చేశారు. అక్కడ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు హోదాగల లేకపోగా దేవాలయ లెక్కలు కూడా సరిగా లేవు.

ఆయనఅక్కడనుంచి తోట్లవల్లూరు వెళ్ళి శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయాన్ని సందర్శించి కొన్ని లోటుపాట్లను కనుగొన్నారు.

అయితే ఆయన విజయవాడలోని దేవాలయాల తోలికి ఎందుకుపోలేదని కొందరు ప్రశ్నిస్తున్నారు. వచ్చేసారి వీలుచూసుకుని మంత్రి విజయవాడలోని దేవాలయాలను కూడా తనిఖీ చేస్తారని వారు భావిస్తున్నారు.

వెంటనే కావలెను

సిల్క్‌టెక్నికల్ అసిస్టెంట్స్ శాశ్వతిక పదవులకు వెంటనే నియామకములకు దరఖాస్తులు కోరబడుచున్నవి. అభ్యర్థులు కనీస విద్యా యోగ్యతలు కలిగియుండి, ఏదయిన గుర్తించబడిన ఇనిస్టిట్యూట్ నుండి చేనేత ముఖ్యంగా సిల్క్‌లో డిప్లమా లేక సర్టిఫికెట్ కలిగి యుండి తెలుగు, హిందీలో అనుభవం కలిగి యుండవలెను. అభ్యర్థులు సిల్క్ హ్యాండ్‌లూమ్ ఇండస్ట్రీలో కార్డింగ్, స్పిన్నింగ్, వీవింగ్‌లో కనీసం 5 సం॥ అనుభవంకలిగి వుండవలెను. కో ఆపరేటివ్ రంగంలో మంచి పరిజ్ఞానం అకౌంట్ల అనుభవంవున్న అదనపు యోగ్యతగా పరిగణించబడును. (ప్రత్యేకానుభవం గల వారి విషయంలో విద్యాయోగ్యతలు తగ్గించబడును.)

దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరి తేది 14-8-64 (సా॥ 8-0 గం॥) మరియు దరఖాస్తుదార్లు 17-8-64 సా॥ 4-0 గం॥ తమ స్వంతఖర్చు పైన ఈ కార్యాలయములో ఇంటర్‌వ్యూకు హాజరు కావలెను.

కార్యదర్శి

హైదరాబాద్ హ్యాండ్‌లూమ్ వీవర్స్ సెంట్రల్ కో ఆపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్

8-5-710, వీవర్స్ హౌస్, నారాయణగూడ, హైదరాబాద్-

(ఆం. ప్ర.)

వార్తలు-వ్యాఖ్యలు

"ఆనంద"

"స్వరాజ్యము నాజన్మహక్కు"అని ఎలుగెత్తి చాటి నిదానమైన భారత జాతిని మేల్కొల్పిన మహనీయుడు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ 44వ వర్ధంతి యీనెల మొదటితేదీన దేశమంతటా జరుపబడింది. "నవ భారత నిర్మాత"అని మహాత్మా గాంధీ జీ చే శ్లాఘింపబడిన తిలకు దాస్యంతో ప్రగ్గుతున్న భారతీయులకు వెలుగు బాట చూపించారు "గీతా రహస్యము" అన్న తనపుస్తకము ద్వారా తమ కర్తవ్యమేమిటో భారతీయులు గ్రహించి దానికొరకు సర్వత్యాగము చేసేందుకు సహాయపడ్డారు. "నేనెరి మరాద" అనుప్రతికలను ప్రారంభించి స్వారాజ్యసాధనకు కృషిచేశారు. వందలు వేలుగా యువకులు తిలక్ సందేశముతో స్వాతంత్ర్య పోరాటములోకి దూకారు. స్వదేశఉద్యమాన్ని మొదటి సారి దేశంలో ప్రవేశపెట్టిన ఘనత తిలక్‌కేదక్కింది. భారత సంప్రదాయాల ప్రకారము విద్యాభ్యాసము కలుగజేసి భారత సంస్కృతి చిరస్థాయిగా నిలిచేటట్లు చేయటములో తిలక్ పాత్రకొనియాడదగినది. లాల్-బాల్-పాల్ (లాలాలజపతి రాయ్, బాలగంగాధర్ తిలక్, బిపిన్ చంద్ర పాల్) నాయకత్రయంలో ముఖ్యుడు యుండి బ్రిటిషు పరిపాలకులను గడగడలాడించాడు తిలక్. భారత చరిత్రలో తిలక్ పేరు చిరస్థాయిగా నిలుస్తుందనటములో సందేహములేదు.

విశుద్ధాంధ్ర రగడ;

ఆగ్నేయ ఆసియాలో యుద్ధజ్వాలలు ప్రజ్వరిల్లే సూచనలు అగుపిస్తున్నాయి. తమ యుద్ధ నౌకలపై ఉత్తర వియత్నాం పడవలు కాల్పులు జరిపినవనీ, వెచ్చరిక చేసిన పిదప కూడా మరొకసారి తమ నౌకలపై కాల్పులు జరుపబడినవనీ అమెరికా వాదిస్తున్నది. ఆత్మరక్షణకు మాత్రమే ఉత్తర వియత్నాంపై దాడులు చేశామని అమెరికా చెపుతున్నది. మొదటి సారి కాల్పులు జరిపినట్లు ఉ. వియత్నాం అంగీకరించిది. కాని అమెరికా యుద్ధనౌకలు తమ తీరజలాలలో ప్రవేశించటమున్నల్లనే కాల్పులు జరిపామనీ రెండవసారి కాల్పులు అసలు జరపనే లేదనీ ఉ. వియత్నాం వాదన. అసలు అమెరికా తీసుకున్న యీ ప్రమాదకరితమైన చర్యకు కారణమేమిటి? దీనికి అనేక జవాబులు చెప్పబడుతున్నాయి. దక్షిణ వియత్నాంలోని గెరిల్లాలకు ఉ. వియత్నాం సహాయం చేస్తున్నదనీ, దానివలు దాడిజరిపితే యీ సహాయము ఆగిపోకుండనీ అమెరికా అభిప్రాయము కావచ్చు. ఆగ్నేయ ఆసియాలోకమ్యూనిజం వ్యాప్తి బలముతో నిరోధిస్తే చైనా ఏమి చేస్తుందో తెలుసుకోవటానికి యిది ఒక ఎత్తుగడ కావచ్చు. గోల్డువాటరు కంటే కానేమీతీసిపోనని ఋజువుచేసి వచ్చే ఎన్నికలలో ఓట్లు సంపాదించటానికి ప్రెసిడెంటు జాన్సన్ యీ విధముగా చేసియుండవచ్చు. చైనా కనుక క్లిష్టపరిస్థితిలో చిక్కుకుంటే రష్యాని సహాయానికి పోతుందాలేదా గమనించడానికి యిది జరిగియుండవచ్చు. ఏది ఏమైనా 'పిమ్మకపయి ప్రళయస్త్రమ"మన్నట్లు ఒకచిన్న దేశము విషయములో అమెరికా యింత రాద్ధాంతం చేయటము సరిగాలేదు. ఆగ్నేయ ఆసియా జలాలలో కొన్ని వందల యుద్ధనౌకలను విహారము చేయటము యీ ప్రాంతపు దేశాలకు యిష్టములేదని అమెరికాగ్రహించాలి. చైనావల్ల చిన్న దేశాలకు ప్రమాదమున్నమాట నష్టమే. కాని దానిని అదనుగా తీసుకొని యీ ప్రాంతాన్ని అమెరికా స్థావరముగా చేయదలచము మంచిదికాదు. ఇండియాకు చేసినట్లు ఆయా దేశాల ప్రభుత్వాలు కోరితే సైన్యసహాయముచేసి, వాటిని పటిష్టం చేసి ప్రజాస్వామ్య విజయానికి అమెరికా తోడ్పడగలదు. ఈప్రాంతములోని దేశాలు తమ తగవులను తామే పరిష్కారము చేసుకొని అగ్రరాజ్యాల జోక్యం లేకుండా చూచుకోవటము మంచిది.

బ్రిటిషు రాజకీయాలు

వచ్చే అక్టోబరులోజరిగే ఎన్నికలకు తయారు కావటానికి బ్రిటిషు పార్లమెంటు నిరవధికముగా వాయిదా పడింది. బ్రిటన్ పూర్వప్రధాని విన్‌స్టన్ చర్చిలు రాజకీయాల నుండి విరమించటము యీ పార్లమెంటు కాలములో జరిగిన చరిత్రాత్మక సంఘటన. తాను తిరిగి ఎన్నికలలో పోటీచేయనని చర్చిలు ప్రకటించాడు. 90 సంవత్సరాల వయసుగల చర్చిలు గత 64 సంవత్సరాలుగా బ్రిటిషు రాజకీయాలలో ప్రముఖ వ్యక్తిగా యున్నాడు. మొదట బ్రిటిషు సైన్యములోచేరి ఇండియాతోసహా అనేక దేశాలు తిరిగాడు. గత శతాబ్దము చివరిలో దక్షిణాఫ్రికాలో బోయరు యుద్ధముజరిగినప్పుడు అచటకు పత్రికా విలేఖరిగా వెళ్ళాడు. 1900 వ సంవత్సరములో రాజకీయాలలో ప్రవేశించి అనేకమంత్రి పదవులకు నియమించబడ్డాడు. కాని ఆయన గొప్పతనము రెండవ ప్రపంచ యుద్ధములో గాని బయలుపడలేదు హిట్లరు యూరపు అంతటినీ ఆక్రమించి ఇంగ్లండుపై దాడికి సిద్ధమయినాడు. ఇంగ్లీషు ప్రజలు నిరాశా నిస్పృహలతో జర్మనీకి దాసోహము అనటానికి సిద్ధమైనపుడు చర్చిలు ప్రధాన మంత్రియైనాడు. తనఉపన్యాసాల ద్వారా వారిలో ఉత్సాహాన్ని, ఆశను రేకెత్తించి ఓటమిని గెలుపుగా మార్చగలిగాడు. జర్మనీ ఇటలీలలోని ఫాసిస్టు నియంతలు నామరూపమయ్యేవరకు నిద్రపోలేదు. ప్రపంచాన్ని నియంతృత్వాన్నుండి రక్షించి ప్రజాస్వామ్య విజయానికి పునాదులు వేసిన వారిలో చర్చిలు ప్రథముడు. కాని బ్రిటిషు సామ్రాజ్యము విషయములో తన వాదాలవల్ల చర్చిల్ భారతీయులకు సన్నిహితుడుకాలేక పోయినాడు. ఇండియాకు స్వాతంత్ర్యము యివ్వటాన్ని పూర్తిగా వ్యతిరేకించాడు. కాని అధికారము తన చేతి నుండి జారిపోవటమువల్ల భారతదేశ స్వాతంత్ర్యాన్ని ఆపలేకపోయినాడు. యుద్ధము తరువాత యూరపులో వ్యాప్తిచెందిన కమ్యూనిజాన్ని ప్రతిఘటించాడు. రష్యాచుట్టూ యినుపతెర (ఐరన్ కర్టెన్) ఉన్నదన్నాడు. ఆ విధముగా కమ్యూనిస్టులకు శత్రువైనాడు. చర్చిల్ సాహిత్యము, చిత్రకళలలో ఆరితేరినవాడు. 1958 లో సాహిత్యములో నోబుల్ బహుమతి చర్చిల్‌కు ఇవ్వబడింది. మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాలను గూర్చి బ్రిటిషు ప్రజల చరిత్రను గూర్చి చర్చిల్ వ్రాసిన గ్రంథాలు గొప్ప పేరును సంపాదించాయి.

మాక్మిలన్ తిరిగి రాజకీయాలలో ప్రవేశించవచ్చునని బ్రిటిషు వర్తికలు సూచిస్తున్నాయి. అమెరికాలో గోల్డువాటరు పెసిడెంటుగా ఎన్నికయి, బ్రిటనులో కన్సర్వేటివుపార్టీ గెలిచే పక్షములో ఏర్పడే అంతర్జాతీయ పరిస్థితులను ఎదుర్కొనటానికి యిప్పటి ప్రధాని డగ్లసు హ్యూమ్ సమర్థుడు కాదని కన్సర్వేటివు పార్టీలో కొందరు అభిప్రాయపడుతున్నారు. అటువంటి పరిస్థితిలో రష్యాకు అమెరికాకు సంబంధాలు తెడిసికొట్టవచ్చునని, ఆ రెండు అగ్రరాజ్యాలకు మధ్యవర్తిగా ఉండటానికి మాక్మిలన్ మాత్రమే సమర్థుడనీ వీరి అభిప్రాయము, వెనుక గ్లాడ్‌స్టన్ యిదేవిధముగా ప్రధాని పదవి వదలిన కొన్ని సంవత్సరాలకు తిరిగి ప్రధాని కావటము, ఛార్లెస్ డిగాల్ సైన్యము నుండి రిటైరైన చాల కాలము తర్వాత తిరిగి రాజకీయాలలో ప్రవేశించటము యీ సందర్భంలో జ్ఞాపకము చేస్తున్నారు.

చంద్రమండల యాత్ర

ఎట్టకేళకు అమెరికా కూడా తన రాకెట్టును చంద్రమండలానికి పంపగలిగింది. "రేంజరు-7" అనే యీ రాకెట్టు గంటకు 5850 మైళ్ళ వేగముతో ప్రయాణించి 2,48,665 మైళ్ళ దూరములోనున్న చంద్రమండలము చేరింది. దానిలోనున్న ఆరు టెలివిజన్ కెమేరాల సహాయముతో 4 వేలకు మించిన ఫొటోలను తీసి సంకేతాల రూపంలో భూమికి పంపింది. ఈ ఫొటోల సహాయముతో చంద్రమండల ఉపరితల భాగమును గూర్చి ఎన్నో వివరాలు తెలియగలవు ఫోటోలను పరీక్షించినశాస్త్రజ్ఞులుఉపగ్రహము చంద్రమండలముపై జరుపు జాలము ఏది లేనట్లు తెలుస్తున్నది. కాని కొందరు శాస్త్రజ్ఞులు అచ్చటనీటితోని దివాసాల్టురాయి ఉండవచ్చునని భావిస్తున్నారు. ఇది నిజమైన పక్షంలో ఏదో రకమైన ప్రాణికోటి అచ్చటయుండే అవకాశమున్నది. ఈ రాకెట్టు సేకరించిన సమాచారాన్ని వివరముగా పరిశీలించటానికి 4 సంవత్సరాలు పట్టవచ్చును. ఈ అమెరికా విజయాన్ని రష్యాతోసహా అనేక దేశాలు హర్షించాయి. మానవుని చంద్రమండల యాత్రకు యిది మొదటిమెట్టు అని భావించవచ్చు.

నదులపై వంతెనల నిర్మాణంలో సైనిక ఇంజనీరింగ్ దళం నిర్వహిస్తున్న ప్రశంసనీయపాత్ర

న్యూఢిల్లీ, ఆగస్టు 10

సైనిక చర్యలను విజయవంతంగా కొనసాగించాలంటే, సైన్యానికి చలనశక్తి వేగంగా వెళ్ళగలశక్తి వుండటము అవసరం. సైనిక చర్యలన్నిటిలోనూ యివి ప్రధానం. అంతేగాక సైన్యం అన్ని అడ్డంకులను అధిగమించాలి.

సైన్యానికి మనుష్యులనూ పరికరాలనూ అందించటానికి నదులూ, వాగులూ అంతరాయం కలిగిస్తాయి. అవి త్వరగా దాటడమే ఒక సమస్య. బాగా వెడల్పుగావున్న పెద్దపెద్ద నదుల మీద వంతెనలు నిర్మించటంలో సైనిక ఇంజనీర్లు మంచి సమర్థులు. పరిస్థితులు అనుకూలముగా లేకపోయినప్పటికీ, శత్రువులు ఏకధాటిగా అగ్నివర్షము కురిపిస్తున్నప్పటికీ ఇంకా, తమ విధులను నిర్వహించటంలో వీరికి ప్రత్యేకంగా శిక్షణ యిస్తారు, హంగులను అమరుస్తారు.

సైనికులనూ, శకటాలనూ,టాంకులనూ, తుపాకులనూ, యితర పరికరాలనూ నీటి మీదుగా చేరవేయడానికి వీరువిన్న పడవలను తయారు చేస్తారు. రెప్పపాటులో వంతెనలను యేర్పరుస్తారు. స్వల్పకాలములో వాటిని నిర్మిస్తారు. ఈ వంతెనలలో గూడా రకరకాలయినవి వున్నాయి. పడవ వంతెనలనూ, బల్లకట్లనూ సులభంగా యేర్పాటు చేయవచ్చు. సైజు ప్రకారం తయారు చేసిన ప్రీఫాబ్ పూర్వక పరికరాలు ఎప్పుడూ సిద్ధంగా వుంటాయి కాబట్టి ఉక్కు వంతెనలను గూడా సులభంగా అమర్చవచ్చును.

చాలా సందర్భాలలో, యుద్ధంలో విజయం సాధించటమన్నది నదులను దాటటంమీదనే ఆధారపడుతుంది. ఆ విధంగా నదిని దాటి వెళ్లగలిగినపుడు శత్రువు ఆశ్చర్యచకితుడవుతాడు. అతని రక్షణ స్థానాలు చిన్నబోతాయి. నదీతీరాలను ఎవరు రక్షించగలుగుతారో, నదుల మీదుగా ఎవరు తమసైనికులనూ ఆయుధాలనూ దాటించగలుగుతారో, వారే యుద్ధంలో విజయం పొందుతారు. యుద్ధాలలో విజయం సాధించటంలో ఇంజనీర్ల దళం సైన్యానికి సహాయ పడుతుంది.

క్రిమినల్ జ్యుడిషియల్ పరీక్ష ఫలితాలు

హైదరాబాద్, ఆగస్టు 10

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషన్ నిర్వహించిన "క్రిమినల్ జ్యుడిషియల్" పరీక్షలలో (పార్టు 1) ఉత్తీర్ణులయిన అభ్యర్థుల రిజిష్టరు నెంబర్లు దిగువ ప్రకటించ బడినవి.

3071 77 78 80 82 83 ఎ 85 3366 72 81 82 84 3801 5 4384 86 90 99 4403 4871 74 87 89 94 95 96 5019 20 83 88 బి, 5230 98 5312 34 5589 5603 27 29 32 5767 80 87 92 95 5947 49 53 6346 49 51 53 54 57 60 6466 73 95 96 98 99 6600 56 6907 10 14 33 7151 57 58.

లోకల్ ఫండ్ ఆడిటు డిపార్టుమెంటు పరీక్ష

స్థానిక చటాలు నియమావళి రిజిస్టర్ నెం. 23 25 27 28 29 30 184 319 474 76 828 30 32 36 1205 7 7-ఎ, 1484 83 93 94 1745 46 50 56 60 61 1996 98 2007 10 11 2315 2472 74.

ఎకౌంట్సు మరియు ఆడిటు

రిజిస్టరు నెం: 25 27 28 29 30 177 80 82, 201 316 19 471 828 30 32 33 36 37 38 40 1200 1 2 4 5 7-ఎ, 33 34 1484 89 94 1741 44 45 48 55 59 60 61 1999 2005 7 11 2315 2469 74 79 80 2646 47 53.

లారీ బోల్తాపడి తేయాకు నష్టం

-మా విలేఖరి-

పాడ్‌నగర్, ఆగస్టు 10

ఇక్కడ మూడుదినాలక్రితం బస్సు లారీని ఢీకొనగా లారీ పూర్తిగా బోల్తా కొట్టింది. ఆ లారీ డ్రైవరు మాత్రం ప్రాణంతో బయటపడినాడు. ఆ లారీలో రవాణా అవుతున్న బ్రూక్ బాండ్ టీ -8 వందల రూపాయలవరకు- నష్టమైనది.

ఇచ్చటనే ఒక మదదుగారు కారులో పెట్రోలు పోయించుకొనుచుండగా పెట్రోలు అంటుకొని ఇంజను, సీట్లు కాలిపోయి 2వందలదాకా నష్టమైనది

× × ×

ఫరూఖ్‌నగరులో కలరావలన గత వారం దినముల నుండి దివముపకు ఇద్దరు చొప్పున 6 గురు చనిపోయినారు. ఇంకను 4గురు ప్రమాదదశలో నున్నారని కూడా తెలుస్తున్నది.

(స్వ. వి.)

కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం చర్చిల్ కళాశాల నుండి డిగ్రీపొందిన 1 సంవత్సరాల వయస్సుగల రోజర్ బెలార్డు: వారు మోటారు సైకిల్‌పై 6 వేల మైళ్ళు ప్రయాణంచేసి ఇటీవల అఫ్ఘానిస్థాన్ కొండలోయలలో ఒక మారుమూల గ్రామానికి వెళారు.

భారత జాతీయ ప్రతిష్ఠ: దేవీప్రసాద్ ఘోష్ ప్రకటన

గ్వాలియర్, ఆగస్టు 10

బర్మా, సింహళం, తూర్పు ఆఫ్రికా దేశాలలో భారతీయుల పట్ల ఆదేశాల ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానం, పాకిస్తాన్ చైనాల పట్ల భారతప్రభుత్వం అనుసరిస్తున్నవిధానం భారతదేశ జాతీయ ప్రతిష్ఠకు దెబ్బ తీస్తున్నదని భారతీయ జనసంఘ అధ్యక్షుడు శ్రీ దేవీప్రసాద్ ఘోష్ నిన్న యిక్కడ పేర్కొన్నారు.

కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం

హైదరాబాదు, ఆగస్టు 10

ఈనెల 19 వ తేదీన కున్సిలర్ కార్పొరేషన్ అత్యవసర సర్వసభ్య సమావేశం జరగాలని మేయర్ శ్రీ యం. ఆర్. శ్యామరావు నిర్ణయించారు.

జంటనగరాలలో రోజు రోజుకు మరీ అధ్వాన్నస్థితికి దిగజారుతున్న ఆహార పరిస్థితిని గురించి చర్చించేందుకు సమావేశం ఏర్పాటు చేయవలసిదిగా 24 గురు కార్పొరేటర్లు ఇటీవల మేయరుకు విజ్ఞాపన సమర్పించారు.

ఆహార కొరతతీరేందుకు సమగ్ర పథకం

రెండు మూడుమాసాలలో రూపొందించ బడగలదని నందికొట్కూరుసభలోముఖ్యమంత్రిప్రకటన

కర్నూలు, ఆగస్టు 10

"ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయాభివృద్ధికి రైతులు;వ్యవసాయాధికారులు నిత్యకృషిగా కృషిచేసినప్పుడే శ్రీ శాస్త్రి కలలుకన్న ప్రజాస్వామిక సోషలిజం లక్ష్యము సిద్ధిస్తుంది" అని చెప్పిన నందికొట్కూరు గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఆహార ధాన్యాల అధిక ధరలవల్ల రైతుల కంటె మధ్య దళారీలు లాభపడుచున్నారు. కాన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రైతులు ప్రజలునష్టపడకుండా ధాన్యాలనుసరఫరా చేయుటకు మార్గాలను అన్వేషిస్తూన్నారు" అని కేంద్ర ఉక్కుగనుల మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తెల్పారు.

కర్నూలు నుండి నంది కొట్కూరు గ్రామానికి కేంద్ర మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి రాగానే మేళతాళాలతో ఘనమైన స్వాగతమిచ్చి, పూలతో అలంకరించిన బండిలో బ్రహ్మాండమైన వూరేగింపు జరిగింది. చుట్టుపక్కల గ్రామాల నుండి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని చూచుటకు వేలాది ప్రజలు తండోప తండాలుగా వచ్చారు.

నందికొట్కూరు బహిరంగ సభలో ప్రసంగిస్తూ మన రాష్ట్రంలో రెండు, మూడు మాసాలలో ఆహార కొరత తీరేందుకు సమగ్రమైన పథకాన్ని రూపొందించి రైతులకు, ప్రజలకు మేలుకలిగేలాగా చూస్తాము అని ముఖ్యమంత్రి అన్నారు.

తర్వాత శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ ఇలా అన్నారు-

"మన మిత్రవరలో మహాత్మాగాంధీ, శ్రీ నెహ్రూ పేర్లను చెప్పుకొని ఎన్నికల్లోగాని, మరే విషయాలలో కూడా వారి పేర్లు చెప్పుకొని ప్రభుత్వాలను; ఎన్నికల్లను గెలుచుకొన్నాము. అప్పుడు ప్రజలు వారిపై వుండే భక్తి విశ్వాసాలవల్ల మన తప్పులను గమనించలేదు. ఇప్పుడు చాలా జాగ్రత్తగా బాధ్యతలను గుర్తించి నడుచుకోవాలి" అని అన్నారు.

అంతర్జాతీయ సంఘ సమావేశం

హైదరాబాదు, ఆగస్టు 10

ఆంధ్రప్రదేశ్ అంతర్జాతీయసంఘ సమావేశం ఈరోజు ఇక్కడ శాసన సభ భవనాలలోని ఎసెంబ్లీ హాల్‌లో శ్రీ టి. హయగ్రీవాచారి అధ్యక్షతన జరిగింది.

[మొదటి పేజీ తరువాయి]

1953 ఆంధ్రరాష్ట్ర ఆవతరణ తదుపరి ప్రకాశము నాయకత్వాన ఏర్పడినమంత్రివర్గంలో మొట్టమొదటి సారిగా సభ్యుడుగా చేరారు. 1955 మధ్యంతరపు యెన్నికలలో శాసన సభకు ఎన్నికయినారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తదుపరి శ్రీ సంజీవరెడ్డి మంత్రివర్గములో వ్యవసాయశాఖ మంత్రిగా పనిచేశారు.

1962 సాధారణ ఎన్నికల్లో వాయిల్పాడు నియోజకవర్గ నుండి ఓడిపోయినప్పటికీ తిరిగి ఉప ఎన్నికలలో పోటీచేసి అదే నియోజకవర్గము నుండి 20 వేల ఓట్ల మెజారిటీతో 1964 లో రాష్ట్ర శాసన సభకు యెన్నికయినారు. ఖాదీగ్రామీణ పరిశ్రమలలోర్డు అధ్యక్ష పదవిని జూన్ 1962 నుంచి జులై 1964 వరకు నిర్వహించారు.

ఈ ప్రమాదం మీకు సంభవించవచ్చు!



లెవెల్ క్రాసింగ్‌ల వద్ద దిగువ ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయబడినవి.

రోడ్ ప్రయాణీకులు! ఎల్లప్పుడు జాగ్రత్తతో రైల్వే లెవెల్ క్రాసింగ్ దాటువలెను. లెవెల్ క్రాసింగ్ మూసి ఆగి వేచియున్న సమీపించుచున్న రైలు కొరకు రెండు వైపులా జాగ్రత్తగా చూచుకొని వెళ్ళుట మంచిది!



కాపలాదారువుండే లెవెల్ క్రాసింగ్‌ల వద్ద గేటు మనిషితో సహకరించండి. గేటువేసే ముందుకు వెళ్ళవద్దు.

కాపలాలేని లెవెల్ క్రాసింగ్‌లవద్ద మీ యిష్టం వచ్చినట్లు వెళ్ళవచ్చును.

రైల్వే ఇంజన్‌కు అవకాశం లేకుండా వుండుటకు మనవారి!

ISSUED BY CENTRAL RAILWAY SAFETY ORGANIZATION

జాగ్రత్తగా వుండండి.... ఏ రైల్వే లెవెల్ క్రాసింగ్ వద్దనైనా అన్ని వేళలు రైలు వేళే!

పదవ విద్యార్థులు తీరిక సమయాలలో ఉల్లాసంగా గడిపేందుకు బ్రిటన్‌లో తగు సౌకర్యాలు ఉన్నవి. ఉత్తర ఇంగ్లాండులోని గార్డ్ పోర్టులో ఈ రిక్రియేషన్ సెంటర్‌లో 3 వందలమంది విదేశీ విద్యార్థులు కులాసాగా గడిపే సదుపాయం కల్పించబడింది.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd Golkonda Printing Press, Hyderabad A. P.